

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





గురువారం 20 మార్చి 2025 పేజీలు 10


# రాష్ట్ర బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ. 3101.21 కోట్లు కేటాయించడంపై మేయర్ హర్షం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):రాష్ట్ర బడ్జెట్ లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు రూ.3101.21 కోట్లు కేటాయించడం పై నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినప్పటి నుండి జిహెచ్ ఎంసి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కిం చేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి వర్యుల కు కృతజ్ఞతలు తెలిపారు.

గతంలో జిహెచ్ఎంసి ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించడం కష్టంగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి రాగానే బడ్జెట్ లో 10 వేల కోట్లు కేటాయించడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ హామీ అమలు చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ద్వారా జిహెచ్ఎంసి కి రావాల్సిన 3030 కోట్లు విడుదల చేసినట్లు మేయర్ వెల్లడించారు. ఇట్టి నిధులతో ఉద్యోగుల వేతనాలు మొదటి తేదీన జీతాలు చెల్లింపుతో పాటుగా మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రతి జోన్ కు 25 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మేయర్ వివరిం చారు.రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి కి ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయింపు చేసిన నిధులతో పాటుగా నగర వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి హెచ్ సిటీ ద్వారా రూ.7032 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 40 పనులు రోడ్డు వెడల్పు, ఆర్ ఓ బి లు, అండర్ పాసులు, ఫ్లైఓవర్ పనులు చేపట్టి హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. నగర సుందరీకరణ కు రూ.150 కోట్లు, వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలకు 100 కోట్లు, నాలాల అభివృద్ధికి రూ. 585 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుంతుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు.

అన్ని చెరువులను సుందర శోభిత వనములుగా

# తీర్చిదిద్దుతాం

- మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ
- చెరువుల సుందరికరణ పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను అభివృద్ధి చేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, IGUS, HDFC బ్యాంక్ ల వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు,పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట చెరువు, నాయనమ్మ కుంట సుందరికరణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,నెక్సస్ సెలెక్ట్ మాల్స్ , %×+ఖూ, ఎణఖీజ% బ్యాంక్ ప్రతినిధుల తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ హైద్రాబాద్ సెంటర్ హెడ్ విషాంత్ దుగ్గల్, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ ముంబయి హర్ష బర్ద, %×+ఖూ% ప్రతినిధులు నికిత్ కుమార్, ఈదర ఫణిద్ర మరియు ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, చైతన్య, మాల్స్ ప్రతినిధులు , నాయకులు ,కార్యకర్తలు , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మల్కాజిగిరిలో రద్దైన రూట్లలో ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి



## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ఎమ్మెల్యే మర్రి వినతి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో ఆర్టీసీ రద్దు చేసిన కొన్ని రూట్లలో బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన, శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అనేక ప్రాంతాల్లో బస్సు షెల్టర్లు లేవని, వెంటనే ఏర్పాటు చేయాలని, కొత్త బస్సు రూట్లను ఏర్పాటు చేయాలని కోరారు.

### కొత్తగా ఏర్పాటు చేయాల్సిన బస్సు రూట్లు...

**మచ్చబొల్లారం డివిజన్**

1. మచ్చ బొల్లారం నుండి చార్మినార్
2. మచబొల్లారం నుండి ఇ.సి.ఐ.ఎల్
3. మచ్చబొల్లారం నుండి నానక్ రామ్ గూడ వయా సుచిత్ర
4. మచ్చబొల్లారం నుండి మెహదిపట్నం
5. కౌకురు నుండి ఇ.సి.ఐ.ఎల్ వయా యప్రాల్ అమ్ముగూడ (భవన్ కాలేజీ)
6. బాలాజీ నగర్ నుండి ఇ.సి.ఐ.ఎల్ వయా యాప్రాల్ .

నాయక్ నగర్ డివిజన్...

సికింద్రాబాద్ నుండి కాకతీయ నగర్ వయా సాయినాథపురం

**మౌలాలి డివిజన్...**

1.ఆర్.టీ.సి కాలనీ నుండి ఇ.సి.ఐ.ఎల్

2.మహాత్మా గాంధీ నగర్ నుండి ఇ.సి.ఐ.ఎల్

3.ఇ.సి.ఐ.ఎల్ నుండి అఫ్జల్ గంజ్ వయా ఆర్.టీ.సి.కాలనీ

**గౌతమ్ నగర్ డివిజన్...**

1. సికింద్రాబాద్ నుండి ఐ.ఎన్. నగర్ వయా మహేంద్ర హిల్స్ రామాంజనేయ నగర్

**బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలు...**

1. గోల్నాక పోలీస్ స్టేషన్ (అల్వాల్)
2. మిర్జల్ గూడ సాయి నగర్ క్రాస్ రోడ్
3. యాప్రాల్ గవర్నమెంట్ స్కూల్
4. నేరేడ్ మెట్ బాపూజీ నగర్
5. యాప్రాళ్ అంబేద్కర్ **విగ్రహం, ఏ.ఆర్.కృష్ణన్ విగ్రహం వద్ద**

అదనపు బస్సు సర్వీస్ కల్పించాలని కోరిన రూట్లు

1. సికింద్రాబాద్ నుండి ఈ.సి.ఐ.ఎల్ 16ఏ&ఎస్
2. సికింద్రాబాద్ నుండి మల్కాజిగిరి 16పీ
3. సికింద్రాబాద్ నుండి వెంకటాపురం 21
4. సికింద్రాబాద్ నుండి శరణ్ నగర్ 25ఎస్

సికింద్రాబాద్ నుండి ఇ.సి.ఐ.ఎల్ 16ఏఎస్ ఆర్టీసీ బస్సు సర్వీస్ పునరుద్ధరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మంత్రిని కోరారు.

# ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణ భేష్


- పేదలకు మెరుగైన వైద్యం అందుతోంది
- హయత్ నగర్ సీహెచ్‌సీ శుభ్రత బాగుంది
- నార్మల్ డెలివరీల నిర్వహణపై కాయకల్ప అధికారుల కితాబు





హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణ భేష్ అని జిల్లా కాయకల్ప అధికారులు అన్నారు. బుధవారం వారు హయత్ నగర్ సీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఆస్పత్రి సూపరింటెండెంట్ ఉమాదేవితో కలిసి హాస్పత్రిలోని ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కాయకల్ప అధికారి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ కే.శోభ మాట్లాడుతూ లేబర్ రూమ్ సర్వీసులు బాగున్నాయని కితాబిచ్చారు. నర్సింగ్ సేవలు, ఓపీ చాలా బాగుందన్నారు. ముఖ్యంగా నార్మల్ డెలివరీలకు ఇస్తున్న ప్రిపరేషన్ ఎంతో బాగుందని చెప్పారు. 24 గంటల డాక్టర్స్ ఫెసిలిటీలు అద్భుతమని, ప్రస్తుతం హీట్ స్ట్రోక్ టైమ్ కాబట్టి ఇక్కడి సిబ్బంది అలర్ట్‌గా ఉన్నారని చెప్పారు. అడ్వాన్స్ మెడిసిన్ పెట్టుకోవడం మంచిదని అన్నారు. శానిటేషన్, డైర్, కేర్, ల్యాబ్స్ నిర్వహణ చాలా బాగున్నాయని అన్నారు. కార్యక్రమంలో కాయకల్ప అధికారులు హతీరామ్, నాగలక్ష్మి, డాక్టర్లు దుర్గ, శ్రీఖర్, తిరుపతిరెడ్డి, లక్ష్మీనర్సింహా, స్వరూపారాణి, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పున ః ప్రారంభోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఇందిరాగాంధీనగర్ లో అత్యంత వైభవంపేతంగా శ్రీశ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి.. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, గోపాల్ యాదవ్, మోహన్ గౌడ్, నవాజ్, మడికే విజయ్ , నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

## ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సర్వమత సమైక్యతే రంజాన్ అని ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి రవిశేఖర్ రెడ్డి అన్నారు. రహమత్‌నగర్ డివిజన్ కార్మికనగర్‌లో మైనారిటీనేత సలీం పాషా ఇఫ్తార్ విందుకు డాక్టర్ రవిశేఖర్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు పాటిస్తున్న కఠోరమైన దీక్షతో పాటిస్తున్న రంజాన్ మాస ఉపవాస దీక్షలకు అల్లా స్వీకరించాలని రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని అల్లాను కోరుకున్నారు. కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి మాజీ ప్రెసిడెంట్ బ్రదర్ పీటర్ పాల్, మోజెస్, నాగరాజు, భరత్, గౌస్, పాషా, ఫిరోజ్, జహంగీర్ తదితరులు హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులు, స్థానికులు పాల్గొన్నారు.

# బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షుడిని కలిసిన కార్పొరేటర్లు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః నూతనంగా ఎన్నికైన బీజేపీ రంగారెడ్డి అర్బన్ అధ్యక్షుడిని బుధవారం కార్పొరేటర్లు కలిశారు. ఈ సందర్భంగా హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ల కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి బీఎన్‌రెడ్డి నగర్‌లో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# భార్గవి ప్రతిభ..

ముషీరాబాద్ మేజర్ న్యూస్



పి.భార్గవి స్ప్రింగ్ డయాల్స్ స్కూల్ 9వ తరగతి .ఈ ఏడు చదువులోనూ కల్చర్ యాక్టివిటీస్ సాధించిన బహుమతులు సర్టిఫికేట్స్ ను ప్రదర్శించింది భార్గవి. సోమవారం ఈ బహుమతులను స్కూల్ ప్రిన్సిపాల్ భార్గవికి ప్రధానం చేశారు.

# వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తున్నారు

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెలా వేతనాలను ఆలస్యంగా చెల్లిస్తున్నారని, దీంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతీ నెల 7వ తేదీ లోపు జీతాలు చెలించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతలు సమయానికి రాకపోవడం వల్ల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షాబీర్ అలీకి ఏఐటీయూసీ నాయకులు పాలాభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ రంగం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాథ్ రావు ముఖ్య అధితిగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేసే కార్మికులకు సరైన సమయానికి జీతాలు అందక, ఇల్లు కిరాయిలు ఇతర నిత్యావసరాలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కనీసం ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జీతభాత్యాల, వేతనాల చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపే చెలించాలని వారు గుర్తు చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు చెప్పులు, చీపురులు, మిగతా కిట్ ఇవ్వవాలని కోరారు.

## బీసీలకు రిజర్వేషన్లను కల్పించిన పార్టీ కాంగ్రెస్ : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.బుధవారం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే బిల్లు పాసవ్వడంపై ఆమె స్పందించారు.సనత్ నగర్ డివిజనులో పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ ఇది తెలంగాణ ప్రజలందరి విజయంగా అభివర్ణించారు.గత పార్టీలు ఓట్ల కోసం బీసీలను మోసం చేశాయన్నారు.కానీ పేదల పక్షపాతి అయిన కాంగ్రెస్ రిజర్వేషన్లను వాస్తవ రూపంలోకి తెచ్చి తమది ప్రజా ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందన్నారు.అందుకు గానూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలను తెలియజేశారు.బిఆర్ఎస్ నాయకులు కేవలం రాజకీయం కోసమే అబద్ధపు ప్రచారం చేయడాన్ని తప్పుబట్టారు.ఇప్పటికైనా ప్రజా పాలనకు సహకరించాలని హితవు పలికారు.


## సచివాలయనగర్‌లో జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ పునఃప్రారంభం

### కార్యక్రమంలో పాల్గొన్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సచివాలయనగర్ లోని జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ పునంప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ గత చలికాలం దృష్ట్యా మూసి వేయడం జరిగిందని, వేసవి కాలం రావడంతో స్విమ్మింగ్ పూల్‌ను పునఃప్రారంబించడం జరిగిందన్నారు. గురువారం నుండి ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటలనుంచి 7 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్‌కుమార్, సచివాలయనగర్ కాలనీ అధ్యక్షులు కూర్మారావు, ఎన్జీఓస్‌కాలనీ అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు, స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీధర్, కల్చరల్ సెక్రటరీ బాల్‌రెడ్డి, వర్ధిని, బిజెపి నాయకులు బొమ్మ రఘురామ్‌నేత, జైపాల్‌రెడ్డి, శ్యాంకుమార్, సుధీర్, సరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏండకాలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు–ఎస్.ఈ. డి. సోమిరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలో మండుతున్న ఏండలవల్ల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు కలుగ కుండ ఉండేందుకుగాను, ప్రత్యా మ్నాయంగా అన్ని చర్యలు చేపడు తున్నట్లు,ఇప్పటికే సౌత్ సర్కిల్‌కు 305 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు అయ్యావని,ఇందులో ఇప్పటికే 106వరకు,అధిక లోడ్‌వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేయకుండ ఉన్న వాటి స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని టిజిఎస్‌పిడిసిఎల్ హైదరాబాద్ సిటీ సౌత్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ డి. సోమిరెడ్డి బుధవారం తన కార్యాలయంలో "మేజర్‌న్యూస్"కు వివరించారు. రంజాన్ మాసం,మండుతున్న ఏండలను దృష్టిలో ఉంచుకుని,విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు కలుగకుండా తమవంతు పూర్తి చర్యలు తీసుకుంటున్నామన్నారు. 18 ఫీడర్లను ఏర్పాటు చేసి,వాటిలో అత్తాపూర్,హైదర్‌గూడ సబ్ స్టేషన్ ద్వారా బైఫర్‌కేషన్ చేయడం జరిగిందని, ఓ అండ్ మెటిరియల్‌నుకూడ సిద్ధంగా ఉంచామన్నారు. అత్యవసరంగా విద్యుత్ సమస్యలు తలెత్తితే,ప్రతి విద్యుత్ సెక్షన్లలో అదనంగా ఇద్దరు కార్మికులను అందుబాటులో ఉంచామని,వీరు ప్రతి నిత్యం సాయంత్రం వేళల్లో అందుబాటులో ఉంటారని,రంజాన్ మాసం సందర్భంగా విద్యుత్ లోడ్ అధికంగా ఉండే మజీద్,ఈద్గాలవద్ద, ప్రధాన వ్యాపార ప్రాంతాల్లో ఆకస్మాత్తుగా ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేయకపోతే, అందుకుగాను అద నంగా మరో 63 టాన్స్‌ఫార్మర్లనుకూడ సిద్ధంగా ఉంచి, సంబంధిత ప్రాంతాల్లోనే అందుబాటులో ఉంచామన్నారు. రంజాన్ మాసంను,మండుతున్న ఏండలను దృష్టిలో ఉంచుకుని,విద్యుత్ సమస్యలకు తావు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. సౌత్ సర్కిల్ పరిధిలో ఏకంగా రూ.57 కోట్ల మేరకు బకాయిలు ఉన్నాయని,పెండింగ్ బకాయి వసూలుకు తమ కిందిస్థాయి అధికార,సిబ్బంది పూర్తి దృష్టిని కేంద్రీకరించి,బకాయిని వసూలు చేస్తున్నారని ఆయన చెప్పారు. సౌత్ సర్కిల్ పరిధిలో ఒక లక్ష వేయ్యి మంది విద్యుత్ వినియోగదారులు గృహ జ్యోతి పథకంలో తగిన లబ్ది పొందుతున్నారని,వీరి బిల్లులకు సంబంధించిన డబ్బులను ప్రభుత్వం ప్రత్యేకంగా విద్యుత్ సంస్థ ఖాతాలో ప్రతి నెల జమచేస్తుందని,ఒకవేళ ఏవరైనా విద్యుత్ వినియోగదారులు 200 యూనిట్లకుపైగా విద్యుత్‌ను వినియోగిస్తే,అలాంటి వారు మిగతా యూనిట్లకు సంబంధించిన బిల్లును కట్టవల్సి ఉంటుందని ఎస్.ఈ. డి. సోమిరెడ్డి తెలిపారు.

## హైదరాబాద్ జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం : డి.ఈ.ఓ. ఆర్. రోహిణి

### ▶▶ జిల్లాలో మొత్తం 358 పరీక్ష కేంద్రాల ఏర్పాటు–పరీక్ష రాసేవారి సంఖ్య మొత్తం 77,701 మంది విద్యార్థులు

### ▶▶ అన్ని పరీక్ష కేంద్రాల్లో తాగునీరు–విద్యుత్–ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు–ఏ.ఎన్.ఎం.ల ఏర్పాట్లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మార్చి,21వ తేదినుంచి ఏప్రెల్,4వ తేదివరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ జిల్లాలో పరీక్షల నిర్వహణకుగాను మొత్తం 358 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు,పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈసారి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు జిల్లానుంచి మొత్తం 77,701 మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్షను రాస్తున్నారని,అందుకుగాను అన్ని పరీక్ష కేంద్రాలవద్ద విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో ఏలాంటి మాస్ కాపీయింగ్ జరుగకుండా ఉండేందుకుగాను మొత్తం 14 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.30 గంటలనుంచి ప్రారంభం అయి,మధ్యాహ్నం 12.30 గంటలవరకు జరుగుతుందని, బౌతిక ,రసాయన,జీవ శాస్త్రం పరీక్షలుమాత్రం ఉదయం 9.30 గంటలనుంచి 11.30 గంటలవరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాంపోజిట్ కోర్సు పరీక్ష పేపర్లు వ్రాసే వారికి మాత్రం ఉదయం 9.30 నిమిషాలనుంచి మధ్యాహ్నం 12.50 నిమిషాలవరకు నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులందరు ప్రతి రోజు ఒక గంట ముందు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని,విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9.35 గంటలవరకు అనుమతించబడుతుందని,విద్యార్థులందరు తమ హాల్ టిక్కెట్లను తమ వెబ్ సైడ్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులందరు తమ తమ పరీక్ష కేంద్రాలను ఒక రోజు ముందే చూసుకోవాలని,అన్ని పరీక్ష కేంద్రాలవద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష కేంద్రాలచుట్టూప్రక్కల జిరాక్స్ సెంటర్లు పరీక్ష జరిగే సమయంలో మూసివేయబడుతుందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సి.సి.కెమెరాలు అమర్చడం జరిగిందని,పరీక్ష కేంద్రాలకు ఏవరుకూడ సెల్‌ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలను ఏమాత్రం అనుమతించబడదని,(పరీక్షలు నిర్వహించు సిబ్బందితోసహా),విద్యార్థులకు జవాబులు వ్రాయటానికి 24 పేజీల బుక్‌లెట్ ,బౌతిక,రసాయన,జీవ శాస్త్రాల పరీక్షలుఉ వ్రాయడానికి 12 పేజీలను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు జవాబు పత్రంపై ఉన్న క్రమ సంఖ్యను విధిగా ఆ.ఎం.ఆర్./పార్ట్–బి/మ్యాప్/గ్రాఫ్‌లపై వ్రాయవలెనని, పార్ట్–బి/మ్యాప్/గ్రాఫ్‌లను విధిగా జవాబు బుక్లెట్‌కు కట్టవల్సి ఉంటుందని,విద్యార్థులు,పరీక్షలు నిర్వహించు సిబ్బందితోసహా ఏవరుకూడా పరీక్ష కేంద్రాన్ని పరీక్ష సమయం ముగిసేవరకు వదిలివెళ్ళరాదని,జిల్లాలోని అన్ని



పరీక్ష కేంద్రాల్లో తాగునీరు,విద్యుత్,ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు,ఎ.ఎన్.ఎం.లనుకూడ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి తెలిపారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది అంతా ,విధి నిర్వహణలోనున్న తమ అధికార,సిబ్బందికి పూర్తిగా సహకరించాలని ఆమె కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీ నగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురం డివిజన్ చింతల్ కుంట నివాసి బి. యాదయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లాడు. పరీక్షించిన వైద్యులు శస్త్ర చికిత్స చేయాలని సూచించడంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న బాధితుడు కుట్ల నర్సింహ్మ యాదవ్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ విషయాన్ని టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ కు వివరించడంతో స్పందించిన యాష్కి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద ఎల్.ఓ.సి ద్వారా 3 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. అట్టి ఎల్.ఓ.సి పత్రాన్ని బుధవారం వనస్థలిపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుట్ల నర్సింహ్మ యాదవ్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది పథకం ద్వారా ఎంతో మంది పేదలు మెరుగైన వైద్యాన్ని పొందుతున్నారన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

## భారత్ ఆర్ట్స్ ఉగాది పురస్కారాలు ప్రదానం




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారాలు, మహిళాపురస్కారాలను రవీంద్రభారతిలో ప్రదానం చేసారు. సంగీతం, నృత్యం, వివిధ రంగాలకు చెందిన మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకురాలు లలిత నిర్వహించారు. చంద్రశేఖర్, గీత, సవిత, ,శైలుషి, విజయలక్ష్మి,డా.కావ్యశ్రీపటేల్, రాధిక, కవిత ఫణిరాజు, విష్ణుప్రియ, భారతి, రాజకుమారి, ఝాన్సీ, భవ్యకవిత..తదితరులను సత్కరించారు.ఆర్యవైశ్య ఫెడరేషన్ చైర్‌పర్సన్ కాల్వసుజాత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**IN THE COURT OF THE HON'BLE**
**IV ADDITIONAL SENIOR CIVIL JUDGE**
**RANGA REDDY DISTRICT:**
**AT L.B.NAGAR**
**O.S.No 215 of 2025**

**Between :**

1. Palusam Balraj goud S/o.RamaiahAged about 65 years Occ: Business
2. Polgoni Awanti W/o.Polagoni Raveen kumar goud , Aged 40 years, Occ:Housewife R/o. H.No.3-5-253, Srinagar colony, chintalkunta, L.B.Nagar, Rangareddy District.Telangana state.
3. Shaileja W/o Malikarjun Age: 38 years ,Occ; House wife ,R/o Hasthinapuram Rangareddy district.
4. Pendyala Swathi D/o.P.Vikram, Aged 35 years, Occ; House wife R/o H.no.b. 7- 26,Macha Boliaram, Huanuman, Tekdi, Aalwal, Hyderabad.
5. V. Divya C/o V. Srikanth goud Aged about 32 years Occ: : Housewife H.No.B.1 161/56,Kadthal village and mandalam,Rangareddy District.
6. Palusam Saikiran goud S/o. Palusam Balraj goud, Age.28 years,occ: Softwear,
7. Palusam Mounika D/o . Palusam Balraj goud Age.28 years, occ: PVT Employee, Plaintiffs 1,6 and 7, are R/o H.No.11-14-437, Srinagar colony, chintalkunta ,L.B.Nagar,Rangareddy District.Telangana state.

**........Plaintiffs**

**And**

1. The Tahasildar/The Mandal Revenue Officer, Saroornagar, Mandal, Ranga reddy District.
**2. All concerned**

**.....Defendants**

Please take notice that the above case mentioned suit has been filled by SMT.PALUSAM PUSHPALATHA W/O PALUSAM BALRAJ GOUD seeking Relief OF SUIT FOR DECLARATION–DECLARING THE PLAINTIFFS AS THE ABSOLUTE OWNERS AND POSSESSORS OF SUIT SCHEDULE PROPERTY BEING THE LEGAL HEIRS OF THE DECEASED SMT.PALUSAM PUSHPALATHA W/O PALUSAM BALRAJ GOUD Hon'ble court has posted the matter on dated 23/04/2025 . Calling upon the general public **(All Concerned D2,),** The suit schedule of property the All that piece and parcel of House ,H.No.11-14-437, Plot No.31 in Sy.no.9/1 admeasuring 144 Sq.yds or 120.39. Sq.mtrs situated at Srinagar colony, chintalkunta , L.B.Nagar, Rangareddy District.Telangana and registration at Sub-Registration office, Saroornagar, Ranga Reddy District and bounded by:North:30' Wide Road, South : L.B.Nagar colony,East:Plot NO.30 West:Plot NO.32, the same through Registered Sale deed bearing No.1490/2006 dated 9-3-2006 Any person having any objection which they have in granting the above Relief may appear before the above mentioned hon'ble court on dated ; 23/04/2025 at 10:30,AM failing which the matter will be decided based on merits.

**// BY ORDER OF THE HON'BLE COURT//**

M/s. **B.SUDHEER KUMAR**
**A.SHIVA**
Advocates,
R/o H.b.no. 4,-26/6/52,
Gaddamenenclave colony
Gurram guda village balapur
mandal range Reddy district. **cell 9912616729**

# వైభవంగా నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు









నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి చదువులను, ఎన్నో విద్యా బుద్దులను కలిగి భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు ఎదిగి నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అదే విధంగా మన రాష్ట్ర ఖ్యాతిని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. అనంతరం పదవ తరగతి పరీక్షల సందర్భంగా అందరూ పరీక్షలు చాలా బాగా రాసి, ఉత్తీర్ణత లో మంచి ఫలితాలను రాబట్టాలని విద్యార్థి, విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్, జెడ్ పి హెచ్ ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు రఘునాథ్, విజయ్ భాస్కర్, ఎంఇఓ రామకృష్ణ, జిల్లా, మండల ఉన్నత విద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఎంతో కీలకం

- మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా
- 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ఆందజేత




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న ఖాజాగూడ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అభిలాషించారు. ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఎంతో కీలకమని, భవిష్యత్తు లో మన జీవితం ఏ దిశలో సాగాలో నిర్ణయించేది పదవ తరగతి అని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి సాయిబాబా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసి, అల్ ది బెస్ట్ చెప్పడం ప్రతిసంవత్సరం ఆనవాయితీగా వస్తుందన్నారు. పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, చదువుకున్న పాఠశాలకు, విద్య చెప్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రాజశేఖర్ రెడ్డి ,ఎ ఎస్ ఐ ఎండీ రహీం , గాలి నరహరి, రాం భూపాల్ రెడ్డ్, సయ్యద్ అహ్మద్, జ్యోత్స్న, వీణమ్మ, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ కిట్టను పంచిన వీ.ఆర్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్

- అత్యధిక మార్కులు తెచ్చుకున్న వారికి కార్పోరేట్ కాలేజీలో ఉచిత విద్య అందజేస్తా
- హామీ ఇచ్చిన వీ.ఆర్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అధినేత ఐనాల వినయ్ పటేల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో వీ.ఆర్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విధ్యార్ధులకు ఎగ్జామ్ కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వీ.ఆర్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అధినేత ఐనాల వినయ్ పటేల్ మాట్లాడుతూ మారుతున్న విధ్యావిధానానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యా బోధన సాగుతుందని, విధ్యార్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తములుగా ఎదగాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల విధ్యార్ధులు కూడా పదవ తరగతి ఫలితాలలో ప్రైవేట్ విధ్యార్ధులకు దీటుగా రాణిస్తున్నారని తెలిపారు. విధ్యార్ధులు ఉత్తమ ఫలితాలు సాధించి గురువులు, తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అధిక మార్కులు తెచ్చుకున్న వారికి కార్పోరేట్ కళాశాలలో తమ ఫౌండేషన్ ద్వారా ఉచిత విద్యను అందిస్తానని ఈ సందర్భంగా వినయ్ పటేల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రసిడెంట్ దుదిపాల శివకుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మణిచందన్‌రెడ్డి, కార్యదర్శి బొల్ల కళ్యాణ్‌రాజ్, కోశాధికారి ఎమిరెడ్డి వరుణ్‌రెడ్డి, కమిటి సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ పాల్గొన్నారు.

## కళానగర్‌లో పోలీసుల వెహికల్ చెకింగ్

హయత్ నగర్, మేజర్ న్యూస్ః

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్‌పేట కళానగర్‌లో బుధవారం రాత్రి పోలీసులు వెహికల్ చెకింగ్ చేపట్టారు. వనస్థలిపురం కాశిరెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసి పత్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకట్‌రెడ్డి, ఏఆర్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆస్తి పన్నుమీద విధించిన వడ్డీమీద 90శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి : సర్కిల్-14 డి.ఎం.సి.డి. లావణ్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వం బల్దియా గోషామహల్ సర్కిల్-14 పరిధికి చెందిన ప్రజలు బల్దియాకు చెల్లించవల్సిన ప్రాపర్టీ ట్యాక్స్‌ను సకాలంలో చెల్లించకుండా బకాయిపడ్డవారు, ప్రాపర్టీ ట్యాక్స్‌మీద విధించిన వడ్డీమీద ప్రభుత్వం 90శాతం రాయితీని ప్రకటించిందని, బకాయి మొత్తంను ఒకేసారి చెల్లిస్తే, వడ్డీమీద 90శాతం రాయితీని ఇచ్చేందుకే ప్రత్యేకంగా ఓ.టి.ఎస్.ను ప్రవేశపెట్టిందని, ఈ అవకాశాన్ని బకాయిదారులందరు,ఈనెల 31వ తేదిలోపు పూర్తిగా చెల్లించి, ఈ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిహెచ్‌ఎంసి గోషామహల్ సర్కిల్-14 డిప్యూటీ కమీషనర్‌గా కె. లావణ్య కోరారు. ఇటీవలే సిరిసిల్ల మున్సిపాలిటీనుంచి బదిలీ అయి,సర్కిల్-10నుంచి నూతనంగా సర్కిల్-14 డిప్యూటీ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం స్థానికులకు తెలిసిందే. ఈ సందర్భంగా డి. లావణ్య తన కార్యాలయంలో "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ సర్కిల్-14లో సుమారు 40కోట్ల మేరకు ఆస్తి పన్ను డబ్బులు బకాయిలు ఉన్నాయని,పెండింగ్ బకాయి డబ్బులను వసూలు చేసేందుకు ప్రభుత్వం వడ్డీకింద విధించిన మొత్తం బకాయిని ఒకేసారి చెల్లిస్తే ,ఏకంగా 90శాతం మేరకు రాయితీని పొందే అవకాశాన్ని ఇచ్చిందని,ఈ అవకాశాన్ని బకాయిదారులందరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆస్తి పన్ను బకాయిలు చెల్లించడంలో వినియోగదారులు ఇబ్బందులకు గురిఅవుతున్నందునే, ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయి ఉన్న వారిమీద విధించిన వడ్డీని ఏకంగా 90శాతం మేరకు రాయితీ ఇచ్చేందుకోసమే ప్రత్యేకంగా ఓ.టి.ఎస్. స్కీమ్‌ను తీసుకువచ్చిందని, ఈ స్కీమ్‌ను బకాయిదారులు మార్చి,31వ తేదిలోపు తమ పూర్తి బకాయి పన్నును ఒకేసారి చెల్లిస్తేనే, ఓ.టి.ఎస్. స్కీమ్‌లో తగిన లబ్ది పొందేందుకు అవకాశం కలుగుతుందని, ఈ అవకాశాన్ని బకాయిదారులందరు గడువులోపు చెల్లించి, బల్దియాకు సహకరించాలని డిప్యూటీ కమీషనర్ డి. లావణ్య కోరారు.

# బిసిలకు నిరాశ మిగిల్చిన బడ్జెట్

- బిసిలపై కాంగ్రెస్ పార్టీది కపట ప్రేమ
- బిసి కుల గణన లెక్కల ప్రకారం బిసిలకు బడ్జెట్ కెటాయింపు జరుగలేదు
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర జనాభాలో సగానికి పూగా ఉన్న బిసిలకు కేవలం 11,404 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశ పెట్టడం బిసిదురదృష్ట కరమని, రాష్ట్ర ప్రభుత్వం బిసిలను చిన్న చూపు చూస్తుందని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కుల గణన లెక్కల ప్రకారం బిసిలకు బడ్జెట్ కెటాయింపు జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిల పట్ల మొదటి నుంచి కపట ప్రేమ చూపస్తుందన్నారు. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బిసిలకు 5 శాతం బడ్జెట్ కూడా కెటాయించలేదని ఆయన వాపోయారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బిసి సబ్ ప్లాన్ హామీ గురించి అసెంబ్లీలో ఊసే లేదన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో బిసిలకు 9 మంత్రి పదవులు ఇవ్వాలన్నారు. ప్రధానంగా బిసిల్లో యాదవ, ముదిరాజ్, సామాజిక వర్గాలకు మంత్రి వర్గంలో చోటు లేదని, కాంగ్రెస్‌పార్టీ తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయంజరుగడం లేదని అజయ్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

### బడ్జెట్ కెటాయింపులో బిసిలకు తీవ్ర అవమానం

మొన్ననే బిసిలకు 42 శాతం రిజర్వేన్లు కల్పిస్త రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి తెల్లారే సరికి బిసిలకు కేవలం 11,405కోట్లు కెటాయించి బిసిలను అవమాన పరుస్తూ వంచనకు గురిచేసిందని, దీన్ని అందరు ఖండించాలని, 42 శాతం రిజర్వేషన్లు కూడా తమకు దక్కుతాయా అనే అనుమానం కలుగుతుందని ఆయన తెలిపారు. బిసిలకు సామాజిక న్యాయం జరగాలని చెబుతూనే బడ్జెట్ కెటాయింపుల్లో బిసి పట్ల సవతి తల్లి ప్రేమ కనబరుస్తుందన్నారు. బడ్జెట్ కెటాయింపులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నపుడు బిసిలకు జానాభా దామాషా ప్రకారం ఎందుకు కెటాయించలేదో బిసి ప్రజాప్రతినిదులు, బిసి కుల సంఘాలు, ఉద్యోగసంఘాలు ప్రశ్నించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి జనాభా దామాషా ప్రకారం కెటాయిపులు జరిగే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర జనాభాలో 17 శాతం ఉన్న ఎస్సీలకు 40 వేల కోట్ల బడ్జెట్, 10 శాతం ఉన్న ఎస్టీలకు 17 వేల కోట్లు, 56 శాతం ఉన్న బిసిలకు మాత్రం 11,405 కోట్లు మాత్రమే కెటాయించడం ఎంత వరకు సమంజసమని అజయ్ కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. 56 శాతం ఉన్న బిసిలకు కేవ లం 3.7 శాతం మాత్రమే కెటాయించి బిసిలను బిచ్చగాండ్లుగా చూస్తుందని అజయ్ యాదవ్ వాపోయారు.

సూర్య
www.suryaa.com



# నాలుగేళ్లలో మూడు పార్టీలు మారిన చరిత్ర ఆమెది

▶▶ గిట్టని వారిపై కేసులు పెట్టే ఉత్సాహం డివిజన్ అభివృద్ధిలో చూపిస్తే బాగుంటుంది... మాజీ కార్పొరేటర్ పద్మనాయక్ ▶▶ చిల్లర రాజకీయాలకు స్వస్తి పలకండి- అభివృద్ధిలో పోటీ పడండి ▶▶ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై బురదజల్లే రాజకీయం చేస్తే సహించం- డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యం చారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :పార్టీలు మారుతూ గిట్టని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను పెడుతూ కాలయాపన చేయడం రాజకీయ నాయకుల లక్షణం కాదని, ఆ సమయాన్ని నమ్ముకున్న ప్రజలకు కేటాయిస్తే డివిజన్ అభివృద్ధి చెందుతుందని మాజీ కార్పొరేటర్ పద్మనాయక్ హితబోధ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ రాజకీయంలోకి వచ్చిన నాలుగేళ్లలో మూడు పార్టీలు మారడంలో చూపించే అతి ఉత్సాహం డివిజన్ అభివృద్ధినీ పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం లో అవినీతిపరులకు అడ్డాగా కాంగ్రెసు పార్టీ మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. గతంలో అనేక సంఘటనలలో కార్పొరేటర్ ఏడుపులు, డ్రామాలు మనం అందరం చూసిన విషయము విధితమే.ఆమె నాటకానికి నోబెల్ అవార్డు,దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ఇవ్వొచ్చునీ ఆమె అన్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డివిజన్ ప్రజలు ఎక్కడ మరిచిపోతారో అనే నెపంతో మరో కొత్త నాటకానికి తెర లేపిందన్నారు. మా నాయకులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాజీ ఎంపీ మధు యాష్ కి గౌడ్ ను ఉద్దేశించి అక్కడ ఓడి ఇక్కడ గెలుద్దామని వచ్చి భంగపడి హనీమూన్ ట్రిప్ గా మార్చుకున్నారని అన్నారు తప్ప ఎవరిని ఉద్దేశించి అన్న మాటలు కావనీ పేర్కొన్నారు. ఆ మాటలను వక్రీకరించి మహిళను ముందు పెట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ను పెట్టించడం దుష్టశక్తుల పన్నాగమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మహిళల పట్ల వ్యవహరించే తీరు కార్పొరేటర్ భానోత్ సుజాత నాయక్ కు సైతం తెలుసన్నారు. కేవలం రాజకీయ లబ్ధి పొందేందుకే పక్కన ఉన్నవారు ఆడిస్తున్న ఆటలో ఆమె పావుగా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. గతంలో కూడా సుధీర్ రెడ్డి కి సంబంధం లేని విషయాల్లో కూడా(మీ ప్రస్తుత కాంగ్రెసు నాయకులు దేరంగుల కృష్ణ) విషయంలో ఎస్.సి మరియు ఎస్.టీ.కేసు పెట్టాలని ప్రయత్నాలు చేసిన మాట వాస్తవం కాదా? అని ఆమె ప్రశ్నించారు. అనేక సందర్భాలో సామాజిక వర్గాలను అడ్డుపెట్టుకుని అనినీతికి పాల్పడ్డారు. ఆమె అవినీతికి తట్టుకోలేక టిఆర్ఎస్ మాజీ మంత్రి కిటీఆర్ , సుధీర్ రెడ్డిలకు తెలుపగా వారు హెచ్చరించిన సంగతి గుర్తు చేశారు. దాని ప్రతిఫలమే ఈ నాటకం అన్నారు. డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యం చారి మాట్లాడుతూ మీ డ్రామాల వెనుక ఎవరున్నారో ప్రజలు గమనిస్తున్నారని, ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి చిరునామాగా మారిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఎదుర్కోలేక చౌకబారు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కొన్ని నెలల క్రితం నుంచి ఎమ్మెల్యే అందుబాటులో లేకున్నా మీరు చేసిన అభివృద్ధి శంకుస్థాపన పనులకు మేము ఎప్పుడు అడ్డు పడలేదన్నారు. ఎందుకంటే డివిజన్ అభివృద్ధి మా లక్ష్యం. అభివృద్ధి విషయంలో మాతో పోటీ పడండి కానీ మా నాయకులు సుధీర్ రెడ్డి పై బురదజల్లే ప్రక్రియకు దిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రఘుమా రెడ్డి, ఇబ్రహీం, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, రెడ్డి మాల పెద్ది కృష్ణ , విష్ణు గౌడ్,బుజ్జి నాయక్, సంగీపేట్ నరేష్ కుమార్,బనవత్ శ్రీనివాస్ నాయక్,లాలు నాయక్, శ్రీనివాస్ ముదిరాజ్,రమేష్ నాయక్,మోతీలాల్ నాయక్,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో..జిహెచ్ఎంసికి మొండి చెయ్యి చూపారు : కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర బడ్జెట్ లో జిహెచ్ఎంసి కి మొండి చెయ్యి చూపారని మల్కాజిగిరి కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి లో ఆయన మాట్లాడుతూ..ఈ రోజు ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో జిహెచ్ ఎంసికి ప్రభుత్వం మరో మారు మొండి చెయ్యి చూపించిందని విమర్శించారు. గతం లో హెచ్ సీ ఐటీఐ కోసం ఇస్తా అన్న డబ్బు లు ఇవ్వకపోగా, ఆస్తి పన్నుల రూపంలో, జి హెచ్ఎంసీ కి ఫైనాన్సియల్ అసిస్టెన్స్ రూపం లో, అప్పుల భారం తగ్గించుకోవడానికి ఇచ్చింది గుండు సున్నా అని తెలిపారు. ఇక ప్రొఫెషనల్ టాక్స్ రూపంలో, మోటార్ వెహి కల్ టాక్స్ రూపంలో ల్యాండ్ అక్వ్యాసి షన్ కోసం ఇచ్చినవి దాదాపు గుండు సున్నా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ 419 కోట్లు ఇవ్వగా రాష్టం ఇచ్చింది గుండు సున్నా అని విమర్శించారు. హెచ్ సీ ఐటీఐ పేరుతొ దాదాపు 6000 కోట్ల రూపా యల శాంక్షన్స్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపులో మాత్రం మొండి చెయ్యి చూపించిందని తెలిపారు. వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి కు అండర్ గ్రౌండ్ నిర్మా ణం, సిల్ట్ లిఫ్టింగ్ లాంటి అనేక ఇతర పనుల కోసం అనుసంధానం చేస్తారని ఆశించామని బడ్జెట్ లో ఆ ఊసే లేదన్నారు. అర కోర కేటా యింపులతో అప్పుల ఊబి నుండి ఏ విధం గా భాగ్యనగరాన్ని బయటకు తెస్తారు అని ప్రశ్నించారు. విశ్వనగరంగా ఎలా మారుస్తారో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా పునరా లోచన చేసుకొని భాగ్యనగరాభివృద్ధికి రూ 10,000 కోట్ల నిధులు కేటాయించాలని కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కోరారు.



# నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి

## తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగ కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర అధ్యక్షుడు అన్వోజు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి కిరణ్ కుమార్ లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోపే నిరుద్యోగ కళాకారులకి ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 550 మందికి ఉద్యోగాలు ఇచ్చి మిగిలిన కళాకారులను రోడ్డున పడేసిందని ఆవేదన చెందారు. ఆటపాటలు నమ్మిన నిజమైన కళాకారులు కుటుంబం గడవక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగిలిన కళాకారులకు ఉద్యోగ ప్రకటన చేయాలని కోరారు. వృద్ధాప్యంలో ఉన్న కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. తామంతా 2004 నుంచి దివంగత ప్రజాయుద్ధం ఒక గద్దర్ తో కలిసి తెలంగాణ అంతట ధూమ్ దాంలు నిర్వహించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన తమ హామీని నిలబెట్టుకోలేదని వాపోయారు. ఈ విషయంపై సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెలలు కల్పించుకొని తమను ఆదుకోవాలని వెల్లడించారు. లేనిపక్షంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాకారులంతా కలిసి ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించేందుకు కూడా వెనుకాడమని ప్రభుత్వానికి తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జవాజి ప్రవీణ్ కుమార్, సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ పేరాల యాదగిరి, వికారాబాద్ జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సలీం, సభ్యులు చిరంజీవి, రమేష్, రాజేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలి : సీఐటీయూ



కాప్రా,మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల జీతాలను ప్రతినెల క్రమంగా చెల్లించాలని సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకుడు జి. శ్రీనివాసులు అధికారులను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం కాప్రా సర్కిల్ ఏఎంసీ ఆనంద్ ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేవైసీ పేరుతో జీహెచ్ ఎంసీ కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారనీ ఆరోపించారు. గత నెల ( ఫిబ్రవరి)జీతం రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. వచ్చే చాలిచాలని జీతాలలను అధికారులు కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జీహెచ్ ఎంసీ ఉన్నత అధికారులు స్పందించి కాంట్రాక్ట్ కార్మికుల జీతాలను క్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.నాయకులు ఎన్ .దశరథ్, పి . వెంకట్ లు అధికారులను కలసిన వారిలో ఉన్నారు

# ఘనంగా బీఆర్ ఎస్ నేత 'గౌలీకర్ శైలేంధర్' జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ సీనియర్ నాయకుడు గౌలీకర్ శైలేంధర్ జన్మదిన వేడుక బుధవారం ఆ పార్టీ నాయకులు ఆనందోత్సాహాల నడు మ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజ శేఖర్ రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎమ్మెల్యే, తన క్యాంపు కార్యాలయం వద్ద శైలేంధర్ చేత కేక్ కట్ చేయించి, కేక్ తినిపిం చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శైలేంధర్ నీవు ఇలాంటి పుట్టిన రోజు వేడు కలు మరెన్నో జరుపుకోవాలని ఆయనకు, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి విషెస్ తెలియ జేశారు.ఈ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యేతో పాటుగా కార్పొరేటర్ ఏకే మురుగేష్, సీని యర్ నాయకులు భాగ్యానంద్ రావు, గౌలీకర్ దినేష్ కుమార్, మండలి చిన్నాయా దవ్, నవాబ్, గణేష్ తదితరులు పాల్గొని ఆయనను పూలబొకే, శాలువాతో సన్మానిం చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మాస్కో ఫ్యాషన్ వీక్‌లో భారతీయ డిజైనర్ల ప్రతిభకు విశేష ప్రశంసలు




బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : మాస్కో ఫ్యాషన్ వీక్‌లో భారతీయ డిజైనర్లు తమ ప్రత్యేక శైలితో ఆకట్టుకున్నారు. ఈ ఈవెంట్ మార్చి 13 నుండి 18 వరకు మాస్కోలోని మానేజే సెంట్రల్ ఎగ్జిబిషన్ హాల్లో జరిగింది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (FDCI) ఆధ్వర్యంలో ప్రముఖ భారతీయ డిజైనర్లు, సమంత్ చౌహాన్ నేతృత్వంలో, భారతీయ సంప్రదాయ కళాత్మకతను ప్రపంచ వేదికపై ప్రదర్శించారు. హస్తకళ ద్వారా ఖాదీ మరియు సహజ వస్త్రాలను ఆధునిక ఫ్యాషన్‌తో సమ్మిళితం చేయడం ఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచవ్యాప్తంగా రష్యా, అర్జెంటీనా, జర్మనీ, మెక్సికో, యునైటెడ్ స్టేట్స్, దక్షిణాఫ్రికా వంటి దేశాల ఫ్యాషన్ షార్ట్ ఫిల్మ్స్ ప్రదర్శించబడ్డాయి. మాస్కో ఫ్యాషన్ వీక్‌లో భారతీయ డిజైనర్ల ప్రదర్శన, భారతదేశం–రష్యా సాంస్కృతిక సంబంధాలను బలపరిచే చర్యగా నిలిచింది.

# క్రమశిక్షణ, పట్టుదలను ఎన్‌సీసీ పెంపొందిస్తుంది

**వీడ్కోలు సమావేశంలో జూనియర్లకు 'సీ' సర్టిఫికెట్ గ్రహీతల ఉద్బోధ**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్ సీసీ) అంటే కేవలం శిబిరాలు, పతకాల కంటే ఎక్కువని,ఇది క్రమశిక్షణ, పట్టుదల ,గౌరవం యొక్క విలువలను పెంపొందిస్తుందని 'సీ' సర్టిఫికెట్ గ్రహీతలైన సీనియర్లు అభిప్రాయపడ్డారు. మూడేళ్ల ఎన్ సీసీ శిక్షణ పూర్తిచేసుకుని, 'సీ' సర్టిఫికెట్లు సాధించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాద్ విద్యార్థులకు జూనియర్లు బుధవారం చిరస్మరణీయమైన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సీనియర్ల అంకితభావం, విజయాలను మననం చేసుకుని, వారిని సగౌరవంగా సాగనంపడానికి దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, భావోద్వేగ ప్రసంగాలు, ప్రియమైన జ్ఞాపకాలను నిక్షిప్తంచేసి ప్రదర్శించిన వీడియో అందరినీ ఆకట్టుకున్నాయి. 'ఇది వీడ్కోలు కాదు. మీరు చేసిన అద్భుతమైన ప్రయాణాన్ని గుర్తుచేస్తుంది. విజయం ఎల్లప్పుడూ మిమ్మల్ని అనుసరిస్తుంది, మీ వారసత్వం మాకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది' అనే సందేశంతో ఆ వీడియో ప్రదర్శన ముగిసింది.

తొలుత, జ్యోతి ప్రజ్వలనతో ఆరంభమైన ఈ వీడ్కోలు హృదయపూర్వక ప్రసంగాలు, నృత్యాలు , పాటలతో ఉద్రూతలూగించింది. ప్రతి అంశం క్యాడెట్ల అచంచలమైన అంకితభావం, క్రమశిక్షణ, ప్రతిభను చాటి చెప్పింది. గీతంలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం బయటకు వెళ్లే క్యాడెట్లకు మధుర




జ్ఞాపకంగా నిలిచిపోయింది.

ఇది కేవలం వీడ్కోలు కాదు, మీ కృషి, విజయాలు, మీరు అందించిన అమూల్యమైన వారసత్వానికి నివాళి. గణతంత్ర దినోత్సవ క్యాంపు (ఆర్డీసీ), యువత మార్పిడి కార్యక్రమం (వైఎల్పీ) ఐడీఎస్ఎస్ క్యాంపు, ఇండియన్ మిలిటరీ అకాడమీ, ఎస్ఎస్ బీ శిక్షణ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో గీతంకు ప్రాతినిధ్యం వహించారు. అంకితభావం, క్రమశిక్షణ ద్వారా విజయం సాధించవచ్చని మీరు మాకు చూపించారు. మీ వారసత్వం మాకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని జూనియర్ విద్యార్థులు పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ వీడ్కోలు తమ నిబద్ధత, దృఢ సంకల్పం,త్యాగాలకు నిదర్శనమని, తమ సానుకూల వాతావరణాన్ని దాటి ముందుకు నడిపించిన పరివర్తనాత్మక ప్రయాణంగా ఎన్ సీసీని గురించి సీనియర్ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. బాధ్యత, నాయకత్వం, స్థితిస్థాపకతలను తమకు నేర్పిందని చెప్పారు. ఇది కేవలం శిబిరాలు, పతకాల కంటే క్రమశిక్షణ, పట్టుదల, గౌరవం యొక్క విలువలను పెంపొందించిందన్నారు. ఈ విలువలను స్వీకరించి, బాధ్యత తీసుకోవడానికి ఎప్పుడూ వెనకాడవద్దని జూనియర్లకు వారు ఉద్బోధించారు. ఈ వేడుక ఎన్ సీసీ క్యాడెట్ ప్రయాణాన్ని నిర్వచించే అంకితభావం, బాధ్యత యొక్క శక్తివంతమైన జ్ఞాపకంగా నిలిచి, అందులో పాల్గొన్న వారందరిపై శాశ్వత ముద్ర వేసింది.గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి, ఎన్ సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ తదితరులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# గ్లకోమా అవగాహన వాక్‌ను ప్రారంభించిన టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్




బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : ప్రపంచ గ్లకోమా వారోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో బంజారా హిల్స్ లో నిర్వహించిన గ్లకోమా అవగాహన వాక్‌ను తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 600 మంది పాల్గొన్నారు. గ్లకోమా వల్ల దృష్టి కోల్పోవడం, దీని నివారణ మార్గాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ వాక్ నిర్వహించారు.ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ, గ్లకోమా కారణంగా ప్రపంచవ్యాప్తంగా 8 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రభావితమవుతున్నారని, దీనిపై అవగాహన పెంపొందించడమే దాని నివారణకు ప్రధాన మార్గమని పేర్కొన్నారు. కంటి పరీక్షల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు, బస్టాండ్ల ద్వారా ప్రచారం చేపడతామని తెలిపారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ మాట్లాడుతూ, గ్లకోమా ప్రారంభ దశలోనే గుర్తించడం వల్ల దృష్టి కోల్పోవడం నివారించవచ్చని తెలిపారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వైద్య నిపుణులు కంటి పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు.ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ గ్లకోమా విభాగాధిపతి డాక్టర్ శిరిషా సెంథిల్ మాట్లాడుతూ, గ్లకోమా పూర్తిగా నివారించదగిన వ్యాధి అయినప్పటికీ, దాని గురించి అవగాహన లేమి కారణంగా అనేక మంది దృష్టి కోల్పోతున్నారని చెప్పారు. గ్లకోమా సంకేతాలను ముందుగానే గుర్తించి, తగిన వైద్యం తీసుకోవడం ద్వారా దాన్ని పూర్తిగా అదుపులో ఉంచవచ్చని వివరించారు. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా అవగాహన శిబిరం, ర్యాలీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ మరియు వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21న శుక్రవారం ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ అటవీ దినోత్సవంను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కే రామ్ గోపాల్ రెడ్డిలు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లతో అవగాహన ర్యాలీ మరియు అడవుల పరిరక్షణపై ప్రసంగాలు ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమానికి జాతీయ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తారని, ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహిస్తారని , పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారులు మరియు గ్రీన్ అంబాసిడర్ ఆఫ్ తెలంగాణ స్టేట్ లయన్ డాక్టరు.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, ఫిలంతర్పిస్ట్ అమెరికా దేశ సిటిజన్ టీ .రామచంద్రారెడ్డి, నగర ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ ఊహ మూల్పూరు లు గౌరవ అతిధులుగా విచ్చేసి ప్రసంగిస్తారని అన్నారు. ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ, త్రీ ,అండ్ ఫోర్ వాలంటీర్లు ప్లకార్డులు తో ర్యాలీ నిర్వహించి అడవుల పరిరక్షణకై ప్రజలను జాగృతి పరుస్తారని పేర్కొన్నారు.

# భగత్ సింగ్ నగర్ లో సీసీ రోడ్ల పనులు పూర్తి చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో సీసీ రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. మంగళవారం ఆయన భగత్ సింగ్ నగర్ వాసులతో కలిసి డిప్యూటీ కమీషనర్ రాజు, ఇంజనీరింగ్ అధికారులతో మల్కాజిగిరి మున్సిపల్ ఆఫీస్ లో సమావేశమైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..రెండేళ్ల క్రితమే భగత్ సింగ్ నగర్ లో రోడ్లు మంజూరైనా యని, పార్క్ అభివృద్ధిలో భాగంగా పిల్లల ఆట వస్తువులను శాంక్షన్ చేశారని తెలిపా రు. వాటర్ వర్క్స్ వాళ్ళు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఆలస్యం చేయ్యటం వల్ల ఆపిన రోడ్డు ఇప్పటి వరకు పూర్తి చేయలేదని, వెంటనే పూర్తి చెయ్యాలని కోరారు. అదే విధంగా ఆర్ కే నగర్ సినిపోలీస్ వద్ద దాదాపు 45 లక్షల తో వేస్తున్న నాలా పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు.అవసరమైతే ఇంకా నిధు లు కలుపుతామని, పూర్తి స్థాయిలో పనులు వేగవంతం చేయాలని శ్రవణ్ కోరారు.ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, నవీన్, రమేష్, శ్రీదేవి, విమలమ్మ, నాగరాణి, స్వరూప, సుగుణ, మల్లికా, సంతోష్, నందు యాదవ్, నర్సిం హా, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్

**మేమంతా అండగా ఉంటామని భరోసా కల్పించిన అధ్యక్షులు**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ బుధ వారం ఆదివాసి గిరిజన కార్పొ రేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌తో కలిసి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి .. తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వివరించారు. తనకు జరిగిన అవమానంపై పార్టీ పరంగా అండగా నిలబడాలని కోరారు. స్పందించిన మహేష్ కుమార్ . సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పార్టీ సీరియస్ గా ఉందని, సీఎం కూడా ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని వివరించారు. పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు. బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ గిరిజన మహిళను ఇలా అవమానించడం దారుణమని పేర్కొన్నారు. ఈ సమస్యపై మీరు ఒంటరి అని అనుకోవద్దని, మేమంతా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఎఐసిసి సెక్రెటరీ చల్లా వంశీచందర్ రెడ్డి , ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్ , సాంస్కృతిక సారథి చైర్పర్సన్ వెన్నెల గద్దర్ లను కలిశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహా యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ ,నేలపాటి రామారావు, గణేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామ్, ఓరుగంటి నరేష్, తొకటి కిరణ్, మహిళా నాయకురాలు పుష్పలీల, లతా గౌడ్, గౌరీ, అనసూయ తదితరులు ఉన్నారు.

# చింతలను నిలదీసిన హిమాయత్ నగర్ బిజెపి నేతలు ...




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఆరు డివిజన్లో ఐదు డివిజన్లకు అధ్యక్షులను ప్రకటించి హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షుని ప్రకటనను గత కొన్ని నెలలుగా పెండింగులో కొనసాగిస్తున్నారు. దీంతో నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డినీ హిమాయత్ నగర్ బిజెపి నేతలు నిలదీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. తమ డివిజన్ కు సీనియర్ నేతల్లో ఎవరినో ఒకరిని అధ్యక్షులుగా ప్రకటించాలని నాయకులు పట్టుబట్టినట్లు సమాచారం. ముఖ్యంగా ఎస్సీ నేతలు ఈసారి తమకు డివిజన్ అధ్యక్ష పదవిని ఇవ్వాలని గట్టిగా వాదించినట్లు తెలిసింది. అన్ని వర్గాల వారు డివిజన్ అధ్యక్షులుగా చేసినప్పుడు ,ఎస్సీ వర్గం నాయకులు అధ్యక్షుడిగా ఉండకూడదా ... అని అడిగినట్లు తెలిసింది. నేతల తిరుగుబాటుతో ఎటు తేల్చుకోలేకపోతున్న చింతల, రాష్ట్ర అధ్యక్షుడు మార్పుతోనే హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడి మార్పు కూడా జరుగుతుందని లింకు పెట్టినట్లు నేతలు గుసగుసలాడుకుంటున్నారు. డివిజన్ అధ్యక్షుడి ఎంపికలో లోగుట్టు అర్థం కాక, సీనియర్ నేతలు ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది. అధ్యక్షుడి ఎంపిక ను ఇలా త్రిశంకు స్వర్గంలో పెడితే, డివిజన్లో బిజెపి పరిస్థితి గందరగోళంలో పడక మానదు. కనుక వీలైనంత త్వరగా కార్యకర్తలు, నాయకుల ఎదురుచూపులను చింతల గుర్తించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడి పదవితో, డివిజన్ అధ్యక్షుడు పదవి లింకు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని ఇతర పార్టీల నేతలు సైతం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# అద్భుతం.. శ్రీకృష్ణ తులాభారం పద్యనాటకం!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఏఏటీఎం-సంస్థ పౌరాణిక పద్యనాటకం శ్రీకృష్ణతులాబారం నాటకాన్ని ప్రదర్శించింది (మంగళవారం). భారత్ వికాస్ పరిషత్ (కూకట్‌పల్లి)లో ఈ ప్రదర్శన జరిగింది. శ్రీముత్తిరాజు సుబ్బారావు రచించిన ఈ నాటకాన్ని సంస్థ కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. కృష్ణుడు -మన్నె సర్వేశ్వరరావు, నారదుడు-రాంజీ, సత్యభామగా చాగంటి సాయి లక్ష్మి (నంది, బళ్ళారి రాఘవ అవార్డుల గ్రహీత)-అద్భుతంగా నటించారు. నళిని, వసంతకుడు, రుక్మిణి నటించారు. సీనియర్ కళాకారులు ఇందుకూరి మనోహర్రాజు నాటకాన్ని సమన్వయం పరచగా, డా.నామాచంద్రబాబు నాయుడు సంగీతాన్ని సమకూర్చారు. టి.వీరబ్రహ్మం సంగీత సహకారాన్ని అందించారు. సీనియర్ కళాకారులను ఈ సందర్భంగా సత్కరించారు. సంస్థ నిర్వాహకులు నామా చంద్రబాబు నాయుడు మొత్తం ఈ వేడుకలను సమన్వయం చేసారు.

# కూకట్ పల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కృష్ణారావుపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు .. బొట్టు విష్ణు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గంతో ఏమాత్రం సంబంధం లేని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఏ నాడు కూకట్ పల్లి ప్రజలకు సేవ చేసింది ఏం లేదని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు దర్శనం శాఖయ్య , ఎస్సీ సెల్ నాయకులు విమర్శించారు. బుధవారం ఓ సమావేశంలో వారు మాట్లాడుతూ కనీస%శీ% నియోజకవర్గంలో నివాసం కూడా లేదు... కేవలం రాజకీయాల కోసం రోజు సోషల్ మీడియాలో ఉండటం కోసం నోటికొచ్చినట్లు వాగుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులపై బురద జల్లుతూ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. గత ముప్పై ఐదు సంవత్సరాలుగా ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గం మొదలుకొని కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న మాధవరం కృష్ణారావు పై తప్పుడు కూతలు కూస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. నీలాంటి వాళ్ళు ఎందరో ఆయనపై అభాండాలు వేసి అబాసు పాలయ్యారని అన్నారు. బండి (తొండి) రమేష్ ఏదో చెప్పాడని ఒకరకంగా ఏమ్మెల్యే పై విమర్శలు చేయడం, ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదు అన్నారు. గతంలో నాటి ఎంపీ, నేటి ముఖ్యమంత్రి మొదలుకొని గత బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి వరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో ఏదో జరిగిపోతుందని ఆరోపణలు చేసి రాజకీయ పబ్బం గడుపుకున్నారు. అంతే కానీ ఏ నాడు ఇక్కడి ప్రజలకు వారు చేసింది ఏమీ లేదు అని అన్నారు. నియోజకవర్గం సమస్యలపై ఏమాత్రం అవగాహన లేని వారు కేవలం తమ పబ్బం గడుపుకోవడానికి, వసూళ్లు కోసం వారి ఉనికి కోసం చేసే ఆరోపణలను ఇక్కడి ప్రజలు ఎవరు నమ్మరన్నారు. యుగంధర్ రెడ్డి గుర్తు పెట్టుకో ఇక మీదట నీవు, ఇంచార్జీ బండి రమేష్ మీ కాంగ్రెస్ నాయకులు నియోజక వర్గంలో చేసే అరాచకాలు వసూళ్లు బయట పెట్టీ మీరు నివసించే నియోజక వర్గం కు తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కి నాయకులు లేరు కాబట్టి మీ లాంటి వలస నాయకులను అరువు తెచ్చుకున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో మాకు స్థానికంగా బలమైన నాయకత్వం ఉందన్నారు. వలస నాయకులు జంపింగ్ జిలానీల అయిన మీ ఇద్దరు మీరు నివాసం ఉండే ప్రాంతంలో రాజకీయం చేసుకోండి అని అన్నారు. మా కూకట్ పల్లి కి సేవ చేసేందుకు ముప్పై యేండ్లుగా మా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉన్నారన్నారు. అదేవిధంగా ఇప్పటికే ప్రజలు ఓటు ద్వారా ఛీ కొట్టిన అయిన మీకు బుద్ధి రాలేదు అని అన్నారు. ఇంకోసారి కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తప్పుడు ఆరోపలు చేస్తే ఊరుకోమని తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు ఎన్వి రత్నం, ఎడ్ల ప్రభాకర్, కృష్ణ, దగ్గుపాటి వెంకటేష్, పుట్టపాగ మధు, మల్లేష్, సమేల్, నాగరాజు, జి. కృష్ణ, టీ. అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను అభిమానించి , పరిరక్షించుకోవాలి

### సారస్వత పరిషత్తు పురస్కార ప్రదానోత్సవంలో డాక్టర్ జి చిన్నారెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఎంతో గొప్ప నైన తెలుగు భాష ను అభిమానించి, పరిరక్షించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. విశ్వనాథ వేయి పడగలు, భరద్వాజ పాకుడు రాళ్లు, శ్రీ శ్రీ మహాప్రస్థానం, సినారె విశ్వంభర వంటి ఎన్నో ఉత్తమ గ్రంథాలు తెలుగు భాషకు వన్నె తెచ్చాయని, అవి చదువుతున్నప్పుడు భాష గొప్పదనం తెలుస్తుందని అన్నారు.పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన సభలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సారస్వత పరిషత్తు రెడ్డి ల్యాబ్స్ అధినేత డాక్టర్ కె. అంజిరెడ్డి స్మృత్యర్థం సుదీర్ఘకాలంగా అందిస్తున్న పురస్కారాన్ని పత్రికా సంపాదకుడు బైస దేవదాస్ కు, ప్రముఖ చరిత్ర పరిశోధకుడు డాక్టర్ బి.ఎన్.శాస్త్రి పురస్కారాన్ని తెలంగాణ చరిత్ర పరిశోధనలో విశేష సేవలు అందించిన డాక్టర్ ద్యావనపల్లి సత్యనారాయణకు, ప్రముఖ కవి డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ కవి,సినీ గీతకర్త మౌనశ్రీ మల్లిక్ కు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య మడుపు కులశేఖర రావు స్మారక పురస్కారాన్ని తెలంగాణ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ గుండె డప్పు కనకయ్యకు, శాసనమండలి పూర్వ సభ్యుడు ఎం రామచంద్రరావు మాతృమూర్తి నారపరాజు రాఘవసీత పురస్కారాన్ని వరంగల్ కు చెందిన డాక్టర్ టి. శ్రీరంగ స్వామికి, తిరుమల స్వరాజ్యలక్ష్మి పురస్కారాన్ని మహబూబాబాద్ కు చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మకు, బూర్గుల రంగనాథరావు ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని కామారెడ్డి కి చెందిన ప్రముఖ కవి, విమర్శకుడు డాక్టర్ వి.శంకర్ కు ప్రదానం చేశారు. పురస్కారం కింద ఐదు వేల రూపాయల నగదు,ప్రశంసా పత్రం, శాలువాతో ఘనంగా సత్కరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగత ప్రసంగం చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి, కవి జీ.వి.శ్యాం ప్రసాద్ లాల్, డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య, మడుపు ప్రభాకర్ రావు, బి.గోపాలకృష్ణ అతిథులుగా పాల్గొన్నారు.ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ ఏ. సిల్మా నాయక్ వందన సమర్పణ చేశారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని శ్రీ చైతన్య స్కూల్

### ఆందోళనలతో దిగివచ్చిన యాజమాన్యం



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :కర్మన్ ఘాట్ శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం పదో తరగతిహాల్ టికెట్ ఇవ్వకపోవడంతో బుధవారం ఆందోళన దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు. ప్రభుత్వం హాల్ టికెట్ విషయంలో విద్యార్థులు ఇబ్బంది పెట్టొద్దని చెప్పినా పెడచెవిన పెట్టిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం. డబ్బులు కట్టేంతవరకు హాల్ టికెట్ ఇచ్చే ప్రసక్తే లేదని ప్రిన్సిపాల్ మాధవి తేల్చి చెప్పడంతో తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.విషయం తెలుసుకున్న ఎన్ ఎస్ యు ఐ నాయకులు,లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకొని స్కూల్ యాజమాన్యం ప్రశ్నించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుద్దంటూ స్కూల్ యాజమాన్యాన్ని లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. స్కూల్ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని వారు ఎం ఈ ఓ కుతెలిపారు.ఎట్టకేలకు యాజమాన్యం దిగివచ్చి విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇచ్చారు.

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సహకారంతో

## పవర్ బోర్ నిర్మాణం : ఎన్.జగదీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో పాత మల్కాజిగిరి, గాంధీ పార్క్ లో నూత నంగా పవర్ బోర్ శాంక్షన్ చేయించానని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయా ప్రాంతాల్లో ప్రారంభమైన పవర్ బోరు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ మాట్లాడుతూ...నీటి కోసం ప్రజలు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వారి సౌక ర్యార్థం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కొత్తగా పవర్ బోర్లు వేయించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాత మల్కాజిగిరి బస్తీ పెద్ద లు జీడి.సుదర్శన్ గౌడ్, పండన్న, నర్సింహా, మల్లేష్, శ్రీనివాస్, మణెమ్మ,సువర్ణ, రాధిక, అనురాధ, వసంత, కృష్ణవేణి, లలిత, పద్మ, కేతన, నాగమణి,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుల అక్రమ అరెస్ట్ దారుణం : కనకరాజ్ గౌడ్



కాప్రా, మేజర్ న్యూస్ : విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం అని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ యువజన విభాగం కార్యదర్శి కనకరాజ్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కొట్లాడి వారి జీవితాలను త్యాగం చేసి,వ్యవస్థ కోసం వ్యక్తిత్వాన్ని త్యాగం చేసిన జైకృష్ణ,సంపత్ వంటి విద్యార్థి ఉద్యమ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి అక్రమ అరెస్టులను వెంటనే ఆపివేయ్యాలన్నారు. లేని యెడల రాబోయే రోజుల్లో మరో పోరాటం తప్పదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూ ఉన్నారని,త్వరలో తగిన గుణపాఠం తప్పదన్నారు.మాకు పోరాటాలు కొత్త కాదని, తెలంగాణ కోసం తెగించి కొట్లాడినం, ఎన్నో సార్లు అరెస్టులు అయినమని గుర్తు చేశారు.ఇకపై విద్యార్థులను, విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## పెన్షన్ పెంపు కోసం బడ్జెట్లో నిధులేందుకు కేటాయించలేదు?

**- 2025-26 రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి,**

**-బడ్జెట్ సవరించి 5శాతం నిధులు కేటాయించాలి..**

**-బీజేపీ దివ్యంగుల సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు డిమాండ్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేసిన అన్యాయాన్నే 2025-26 బడ్జెట్లో చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2,26,982 కోట్ల రెవెన్యూ వ్యయం బడ్జెట్లో 2016 ఆర్పిడి చట్టం ప్రకారం బడ్జెట్ లో 5 శాతం అంటే 11,349.1కోట్ల నిధులు కేటాయించాలని కొల్లి నాగేశ్వరరావు అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వికలాంగుల అభివృద్ధి, సంక్షేమనికి పైసా కూడా కేటాయించలేదని అన్నారు.స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో అంతర్భాగంగా వికలాంగుల సంక్షేమ శాఖ చూపి నిధులు కేటాయించడం లేదు. ఇతర రంగాలకు నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం 12 శాతం జనాభా ఉన్న వికలాంగుల సంక్షేమనికి నిధులేందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు 31,605 కోట్లు కేటాయించారాని, ఇందులోనే ఆసరా పెన్షన్స్ బడ్జెట్ ఉండడం అంటే రాబోయే రోజుల్లో ఆసరా పెన్షన్స్ లబ్ధిదారులకు కష్టాలు తప్పవని అన్నారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో 151 అంశాలను ప్రస్థావించారాని అందులో వికలాంగులకు సంబందించిన ఒక్క అంశం కూడా లేదన్నారు. వికలాంగులకు స్వయం ఉపాధి రుణాలు, వివాహ ప్రోత్సాహకం,సహాయ పరికరాల కోసం నిధులు కేటాయించకుండా వికలాంగులకు ఏవిదంగా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు.నిధుల కొరత వలన వికలాంగుల కార్పొరేషన్ నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను సవరించి ప్రత్యేక%శీ%గా వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్ కేటాయించాలని, ఆసరా పెన్షన్స్ పెంపు కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఆనంద్ బాగ్ లో...సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై బిల్లు, ఎస్సీ వర్గీకరణకు భద్రత కల్పిస్తూ బిల్లు ప్రవేశపెట్టి సభ్యుల ఆమోదం పొందిన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ నాయకులు ఆనంద్ బాగ్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, బీకే శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, సంపత్ గౌడ్, ప్రవీణ్, శ్రీనివా స్ యాదవ్,బాబు, పిట్టల నాగరాజు,రాందాస్ సంతోష్ ముదిరాజ్ సనాది శంకర్, సిరిగిరి రాజు, నయూమ్ ఖాన్, ఫారూఖ్, హైమద్, ఇందిరా ప్రియదర్శిని, శారదా,ఆశా,కనక లక్ష్మి,లాస్య తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ డా. ముకుందరెడ్డి

## పి.ఎం.విశ్వకర్మ–ఎం.ఎస్.ఎం.ఈ.–ముద్ర రుణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃపి.ఎం.విశ్వకర్మ రుణాలను లబ్దిదారులకు సకాలంలో అందించాలని బ్యాంకర్లను హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డా. ముకుందరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన డిసిసి/డి.ఎల్.ఆర్.సి. సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. బ్యాంకులవారిగా రుణ లక్ష్యాలను,సాధింపులను సమీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పి.ఎం.విశ్వ కర్మ,ముద్ర,నేతన్న భరోసా రుణాలు అందించాలన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్‌లో ప్రాధాన్యత రంగం లక్ష్యం రూ.65,736.59 కోట్లు కాగా, డిసెంబర్,2024 నాటికి రూ.67,251.91 కోట్లు 102.31 శాతం సాధించడం జరిగిందని,నాన్ ప్రియారిటీ రంగం లక్ష్యం రూ.251059.04కోట్లు లక్ష్యం కాగా,రూ.235827.97కోట్లు 93.93శాతం డిసెంబర్,2024 సాధించడం జరిగిందన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ.5978.16కోట్లు కాగా, 1988.42కోట్లు 33.26శాతం సాధిచడం జరిగిందన్నారు. చిన్న,సూక్ష్మ,మధ్య తరగతి పరిశ్రమలకు రూ.59758.43కోట్ల రుణాలు లక్ష్యంకాగా,డిసెంబర్,2024నాటికి రూ.54495.28కోట్లు 91.19 శాతం లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. బ్యాంకులు నెలవారిగా లక్ష్యంను నిర్దేశించుకుని రుణాలను అందించాలని ఆయన సూచించారు. స్వానిధి ద్వారా ఏస్సీ,ఎస్టీ,బి.సి.,మైనార్టీ వర్గాలకు సకాలంలో రుణాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ. ఏ.జి.ఎం. పల్లవి, నాబార్డ్ డిడిఎం పి. హర్ష రఘురాం,ఎల్డీఓ ,జి.ఎం. సుబ్రమణ్యం,బి.సి. వెల్ఫేర్ డి.డి. జి. ఆశన్న,ఎస్సీ కార్పొరేషన ఈ.డి. రమేష్,జిల్లా పరిశ్రమ కేంద్రం జి.ఎం. పవన్‌కుమార్,మైనార్టీ శాఖ అధికారులు,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కులగణన బిల్లు, ఎస్సీ వర్గకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నేతల ఘన సన్మానం



చార్మినార్, మేజర్ న్యూస్: స్వతంత్ర భారత దేశం లోనే మొట్టమొదటి సారిగ బి సీ కులాగానని, ఎస్ సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి ఆమోదించిన శుభసందర్భంగా రాష్ట్ర బి. సీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని బహదూర్పురా, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకాత్పురా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జిలు పులిపాటి రాజేశ్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్, బోయ నగేష్, కె. రవి రాజ్ లు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ విధంగా అసెంబ్లీ లో బి.సీ కులగణన ను అలాగే ఎస్.సి ల చిరకాల కోరిక ఐన ఎస్.సి వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించినందుకు బి.సీ కాంగ్రెస్ నాయకులుగా ఎంతో గర్వాంగా ఉంది అని అలాగే బి.సి, ఎస్.సి సబ్ కాబినెట్ మంత్రులకు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి,బి.సి.కమిషన్ చైర్మన్ నిరంజన్ గారికి మరియు ఈ బిల్ కి మద్దత్తు తెలిపిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు వారు తెలిపారు.

# ఆపద మిత్ర 5వ బ్యాచ్‌ను ప్రారంభించిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః విపత్తుల సమయంలో వారి ప్రాంతంలో ప్రాణ,ఆస్తి నష్టం సంభవించకుండా ఆపద మిత్ర శిక్షణ పొందిన వారు స్పందించి ప్రజలకు సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సికింద్రాబాద్ మారెడ్‌పల్లిలోని ప్రభుత్వ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఏలక్ట్రానిక్స్ జ్ఞాన వేదిక కళాశాల ప్రాంగణంలో జిల్లా యువజన ,క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మార్చి,15నుంచి 28వ తేదిరకు నిర్వహించనున్న 5వ ఆపద మిత్ర వాలంటీర్ల ఓరియేంటేషన శిక్షణ కార్యక్రమంను ఆయన జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఆపద మిత్ర శిక్షణా ద్వారా ప్రత్యేక తర్ఫీదు పొంది విపత్తులు సంభవించినప్పుడు చురుకైన పాత్రను పోషించాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన వాలంటీర్లకు దుస్తులు,ట్రాక్ షూస్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ,క్రీడల అభివృద్ధి అధికారి ఎస్.సుధాకర్‌రావు,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,అర్జున్ అవార్డు గ్రహీత అనూప్,ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలి

**అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు**




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గ్రేటర్ లో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హెచ్–సిటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం విదితమే. గ్రేటర్ లో హెచ్ సిటీ ద్వారా మొత్తం రూ. 7032 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులు ప్రారంభించేందుకు కావాల్సిన భూసేకరణ పూర్తి చేసేందుకు బుధవారం అడిషనల్ కమీషనర్ శివ కుమార్ నాయుడు సికింద్రాబాద్ జోన్ లోని పలు ప్రాంతాల్లో పరిశీలించారు.

సికింద్రాబాద్ జోన్ లోని పాటిగడ్డ ఆర్ ఓ బి, రసూల్ పుర ఫ్లైఓవర్, ఏ ఓ సి చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం, ఆర్.కే పురం, చిలకలగూడ ఆర్ యు బి పనులకు స్థల పరిశీలన చేసారు. ఈ సందర్భంగా అడిషనల్ కమీషనర్ మాట్లాడుతూ... త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఈ ఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ అధికారులు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొడితే సహించేది లేదు

## – ఎల్బీనగర్ ఎమ్మెల్యేపై కార్పొరేటర్ ఫైర్




హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ ఎమ్మెల్యే అసభ్యకరంగా, రెచ్చగొడుతూ అల్లర్లకు తావిచ్చే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు హెచ్చరించారు. బుధవారం మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, వంగ మధుసూదన్‌రెడ్డి, రంగా నర్సింహా గుప్తా, బద్ధం ప్రేమ్ మహేందర్‌రెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, నాయికోటి పవన్ కుమార్, చింతల అరుణ యాదవ్ మాట్లాడారు. ప్రశాంతంగా ఉన్న డివిజన్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రొటోకాల్ పేరిట కావాలని రెచ్చగొట్టే మాటలతో దాడులు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. అలాంటి ఘటనలను పోలీసులు అదుపు చేస్తే కూడా పోలీస్ శాఖను ఎమ్మెల్యే తప్పుబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధిపత్యం కోసం దాడులు చేసే సంసబ్కుతిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మానుకోవాలని లేదంటే ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పలు డివిజన్లలో జీహెచ్‌ఎంసీ నిధులతో మాత్రమే అభివబుద్ధిపనులు జరుగుతున్నాయని, వీటిపై ఎమ్మెల్యే పెత్తనం ఏంటని, శంకుస్థాపనలు చేసేటప్పుడు ఎంపీ ఈటల రాజేందర్‌కు ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి నుంచి మా శంకుస్థాపనలు డివిజన్ కార్పొరేటర్లమే చేసుకుంటామని మీతోటి పాల్గొనేది లేదని తెగేసి చెప్పారు. ప్రొటోకాల్ ప్రకారంగా జీహెచ్‌ఎంసీ మేయర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఎంపీలే అభివబుద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొంటామని, ఎమ్మెల్యేకు సపరేట్ ప్రొటోకాల్ ఉండదనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, నందికొండ గీత, బండారి భాస్కర్, పోచంపల్లి గిరిధర్, వివిధ డివిజన్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాప్ర మండల రైతు సంఘం కమిటి అధ్యక్షులుగా కన్నేబోయిన ఐలయ్య

## ★ఈనెల 25, 26, 27వ తేదిలలో జరుగు రాష్ట్ర రైతు సంఘం తృతీయ మహసభలను విజయవంతం చేయాలి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః కాప్ర మండల రైతు సంఘం కమిటి అధ్యక్షులుగా కన్నేబోయిన ఐలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ గిరిప్రసాద్ నగర్‌లోని సీపీఐ పార్టీ కార్యలయంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మల నర్శింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్‌ల అధ్యక్షతన నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెమండ్ల నర్శింహ, సిహెచ్ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా కూచుమల్ల కుమార్, కోశాధికారిగా కె రాముచారి, సహయ కార్యదర్శిగా పి లింగయ్య, ఎ శ్రీనివాస్‌నాయక్ , బి రవితేజ, పి రవింద్రచారి, పి పద్మ, రేణుక, అనసూయను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈనెల 25, 26, 27వ తేదిలలో నిజాంబాద్ జిల్లాలో జరుగు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తృతీయ మహసభలకు పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



# క్వెస్ట్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ అవార్డులు ప్రదానం...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః 'క్వెస్ట్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ అవార్డు' సెర్‌మనీ2025 –రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. క్వెస్ట్ ఛైర్మెన్ వీ.శ్రీనివాస్.సైకాలజిస్టు జయసింహ, అడిషినల్ డీసీపీ (హైదరాబాద్ సెంట్రల్ జోన్) రాందాస్ తేజావత్,నలంద విద్యాసంస్థ శ్రీనివాస్, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్,ప్రిన్సిపాల్స్ , విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సైన్స్, ఇంగ్లీషు, మ్యాథ్స్, నాలెడ్జ్ ఒలంపియాడ్‌లను నిర్వహించామని క్వెస్ట్ ఛైర్మెన్ వి.శ్రీనివాస్ పేర్కొన్నారు. మ్యాథ్స్, సైన్స్‌లో బేసిక్స్ తెలుసుకోవడం ద్వారా భవిష్యత్తు లో అన్ని తరగతుల్లో, పోటీపరీక్షల్లో ముందుంటారని తెలిపారు.ఇంజనీరింగ్,మెడిసిన్, సివిల్స్‌గ్రూప్ పరీక్షలు, ఐఐటీల్లో విజయాలు సాధిస్తారని తెలిపారు.

పాఠశాలస్థాయిలోనే విద్యార్థులు భవిష్యత్తు పోటీపరీక్షలను తట్టుకునేందుకు టాలెంట్ టెస్టులు ఉపయోగపడ్తాయని శ్రీనివాస్ అన్నారు. టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందన్నారు.రాష్ట్రస్థాయిలో స్టేట్ టాపర్స్, తరగతి స్థాయిలో టాప్ ర్యాంక్‌లను గుర్తించి మొత్తం 92మంది విద్యార్థులకు బహుమతులను అందించామన్నారు..ప్రతిష్టాత్మక రవీంద్రభారతిలో విద్యార్థులు బహుమతులు అందుకోవడం స్ఫూర్తినిస్తుందన్నారు. వరల్డ్ రికార్డు సాధించిన సైకాలజిస్టు జయసింహ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గుంపులో ఒకరిలా కాకుండా మనదైన గుర్తింపు, ప్రత్యేకతను మనం సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఐకాన్‌లా మారాలని ఆకాంక్షించారు.న్యూటన్, ఆర్కిమెడిస్,పైథాగరస్, సర్ సీ,వీ.రామన్,రతన్ టాటా లాంటి గొప్పవారు తమ మేధస్సును ఉపయోగించుకుని విజయాలు సాధించారని అన్నారు. సృజనాత్మకత, మేధస్సు మానవజాతిని జంతుజాలం నుండి వేరు చేసి ఉన్నత స్థాయిలో నిల్పిందన్నారు. ఏఐ ఆర్టిఫీషియల్ ఇంటలీజెన్స్ యుగంలో టెక్నాలజీని మనం ఉపయోగించుకోవాలని జయసింహ్ కోరారు.ప్రశ్నించడం, అన్వేషణ ద్వారా గొప్ప విజయాలు సాధించవచ్చునని విద్యార్థులకు ఆయన సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ర్యాంకులు సాధించిన వారికి మెమెంటో,సర్టిఫికేట్, గోల్డ్‌మెడల్స్ ప్రదానం చేసారు. రవీంద్రభారతిలో సందడిగా సాగిన ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందించాలి

## కార్పొరేటర్ కొలుకుల జగన్




కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులు త్వరితగతిన స్పందించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కార్పొరేటర్ కొలుకుల జగన్ పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభమై చాలా రోజులు కావస్తుందని పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ పలుమార్లు సంబంధిత అధికారులు డిప్యూటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిఈ, డివిజన్ ఏఈలకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివానగర్ లో జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్ పనులను జరగకుండా ఆపాలని కొంతమంది అధికార పార్టీ నాయకులు ఫోన్లు చేసి పనులు నిలిపివేయాలని కోరినారని అధికారులు తన దృష్టికి తీసుకోవడం జరిగిందన్నారు. గాజులరామారం సర్కిల్ –26 డిప్యూటీ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి జగద్గిరిగుట్ట డివిజన్ లోని శివానగర్ లో సీసీ రోడ్డు పనులు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కోరారు. సిసి రోడ్ పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున జోనల్ కమిషనర్ ఆఫీస్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివనగర్ అధ్యక్షులు నాగరాజు, డా. విట్టల్, భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, పాల్గొన్నారు.

# రూ. 10 లక్షలకు జవహర్‌నగర్ తైబజార్ వేలం

## ★తైబజార్ దక్కించుకున్న కొత్తకొండ వేణు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో అధికారులు తైబజార్ వేలం పాటను కార్పోరేషన్ కార్యలయంలో బుదవారం ఉదయం నిర్వహించారు. కమిషనర్ ఎన్ వసంత అధ్యక్షతన నిర్వహించిన వేలం పాటలో కొత్తకొండ వేణు, జి వినోద్ కూమార్ అనే ఇద్దరు పాటదారులు రూ. 2 లక్షలు డీడీ చెల్లించి పాల్గోన్నారు. జి వినోద్ కుమార్ రూ. 9 లక్షల 81 వేయి వరకు పాడగా కొత్తకొండ వేణు రూ. 10 లక్షలకు పాడి తైబజార్‌ను దక్కించుకున్నాడు. రెండోసారి కొత్తకొండ వేణు సొంతం చేసుకున్నారు. కార్యక్రమంలో మేనేజర్ నాగేష్ బాబు, ఆర్‌ఓ వెంకటేశం, ఆర్‌ఐ క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గోన్నారు.



తెలంగాణ శాసనసభలో బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందినందుకు, రాజీవ్ యువ వికాసాన్ని ప్రారంభించినందుకుగాను బుధవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ జీ.వి.కే ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ కి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం నిర్వహించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు డివిజన్ల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకుల తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్

# జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె.వెంకటి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః17మార్చ్,2025ను కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉధ్యమంను పానీపుర క్లస్టర్,పురానాపూల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి పాల్గొని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కుష్ఠు వ్యాధి అవగాహన ర్యాలీ,సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రాజమోహన్ పాల్గొన్నారు. ఈనెల 17వ తేదినుంచి 30వ తేదివరకు ఇంటింటికి వచ్చే ఆశా వర్కర్లకు, ఆరోగ్య కార్యకర్తలకుప్రతి ఒక్కరు సహకరించాలని డా.జె. వెంకటి కోరారు. శరీరంలో రాగి రంగు లేక గోదుమ రంగు మచ్చలు ఉండి వాటిపైన స్పర్శ లేకుండా ఉన్న యేడల వ్యాధి ప్రాథమిక చిహ్నం అని గుర్తించాలని,శరీర ఉపరితల నాడుల్లో వాపులేక నొప్పి ఉన్న ఏడల కుష్ఠు వ్యాధి చిహ్నంగా గుర్తించి దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనుంచి బహుళ ఔషధ చికిత్స తీసుకున్న ఏడల ఏలాంటి అంగవైకల్యానికి గురికాకుండా పూర్తి స్వస్థ పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ కుష్ఠు నవారణ్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డా. జి. డి. నాయుడు,సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డా. శశికళ,డా. భూషరాలు మాట్లాడుతూ లెప్రసీ కేస్ డిటెక్షన్ కాంపెయిన్ 14 రోజుల కార్యక్రమంలో వైద్య సిబ్బంది అందరంకల్సి పాల్గొని కుష్ణు వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలోనే కనుగొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డా. ప్రదీప్,డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డి.ఎం.ఓం.ఓ. డా. కె.జ్యోతి, డా. పి. రాధాకిషన్,వైద్య ఆరోగ్య సిబ్బంది,కుష్ఠు వ్యాధి నిర్మూలన అధికారులు,పురానాపూల్ ,కిషన్‌బాగ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భవిష్యత్ తరం సాఫైర్ 6జి ఆవిష్కరణలు ప్రారంభించిన పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్

▶▶ పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ ప్రవేశపెట్టిన వినూత్నమైన సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు, ▶▶ 6జి టెలికాం డై దేశీయ ఉత్పత్తిని పెంచి, గ్లోబల్ పోటీ సామర్థ్యాన్ని బలోపేతం చేయనున్నాయి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశీయ మొట్టమొదటి ఆప్టో–సెమీ కండక్టర్ కంపెనీ అయిన పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ 2025 వేదికగా తన తాజా సెమీ కండక్టర్ ఆవిష్కరణలను ప్రకటించింది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ పటేల్, పొలిమేటెక్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వర రావు నందమ్, ఈసీఎం గ్రీన్‌టెక్ జనరల్ మేనేజర్ అనిస్ జౌయినితో కలిసి అధికారికంగా ఉత్పత్తిని ఆవిష్కరించారు.పాలీమాటెక్ ఈ సందర్భంగా సాఫైర్ ఇంగాట్, సాఫైర్ వాఫర్, 6జి టెలికాం డై అనే విప్లవాత్మక సెమీ కండక్టర్ ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు సెమీ కండక్టర్ పరిశ్రమలో కీలకమైనవి, వాటి అసాధారణ మెకానికల్ బలము, థర్మల్ కండక్టివిటీ, ఎలక్ట్రికల్ ఇన్సులేషన్, ఆప్టికల్ పారదర్శకతకు ప్రసిద్ధం. ఇవి గెలియం నైట్రైడ్ ఆధారిత ఎల్ఈడీ లలో, శక్తి పరికరాలు, లేజర్ డయోడ్లలో, అధిక డైఎలెక్ట్రిక్ స్ట్రెంత్ అవసరమైన మొబైల్ ఫోన్ ఆర్ఎఫ్ పరికరాలలో, అలాగే అధిక ఫ్రీక్వెన్సీ మైక్రోవేవ్ సాంకేతికతలో ఉపయోగించబడతాయి. అంతే కాకుండా, అత్యంత ప్రతికూల వాతావరణాల్లో పనిచేయగలిగే సామర్థ్యం ఉన్నందున మిలిటరీ మరియు స్పేస్ అప్లికేషన్లకు ఇవి అత్యంత అనువైనవి.

6జి టెలికాం డై అత్యాధునిక హై–ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ కోసం రూపొందించబడింది. ఇది అల్ట్రా–ఫాస్ట్ డేటా ట్రాన్స్ఫర్, ఆధారిత నెట్‌వర్క్‌లు, మరియు విస్తృఎత ఐఓటీ కనెక్టివిటీకి సహాయపడుతుంది. మిల్లీమీటర్–వేవ్, టెరాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌లలో అత్యాధునిక యాంటెనా వ్యవస్థలు, అధిక వేగ మోడ్యులేషన్, తక్కువ విద్యుత్ వినియోగ సామర్థ్యాన్ని అందిస్తుంది, తద్వారా తదుపరి తరం టెలికాం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది.ఈ పురోగమనం గురించి పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ ఎండీ ఈశ్వర రావు నందం మాట్లాడుతూ 2032 నాటికి గ్లోబల్ సెమీ కండక్టర్ మార్కెట్ 1 ట్రిలియన్ డాలర్ ను దాటి 100 బిలియన్ డాలర్లను భారతదేశం మాత్రమే అందించగలదు.



ఈ పరిణామంలో పాలీమాటెక్ కీలక పాత్ర పోషిస్తోంది. మా తాజా సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు, 6జి టెలికాం డై ఆవిష్కరణతో భారతదేశాన్ని సెమీ కండక్టర్ ప్రపంచంలో మరింత ముందుకు తీసుకెళ్తున్నాము. ఈ విప్లవాత్మక మార్గంలో మా లక్ష్యం ఆవిష్కరణ, భాగస్వామ్యం, ప్రపంచ స్థాయి సెమీ కండక్టర్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం అని తెలిపారు.ఈసీఎం గ్రీన్ టెక్ జనరల్ మేనేజర్ అనిస్ జౌయిని మాట్లాడుతూ, పాలీమాటెక్ ప్రవేశపెట్టిన ఈ సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు, 6జి టెలికాం డై భారతదేశపు సెమీ కండక్టర్ సామర్థ్యాలను పెంపొందించడానికి ఎంతో కీలకం. ఆధునిక తయారీ ప్యాకేజింగ్ టెక్నాలజీ ద్వారా భారతదేశాన్ని అత్యాధునిక సెమీ కండక్టర్ పరిష్కారాల్లో గ్లోబల్ ప్లేయర్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నాం అని అన్నారు.పాలీమాటెక్ ఇప్పటికే ఈసీఎం ఫ్రాన్స్ తో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి ఇన్గాట్ వాఫర్ తయారీపై పనిచేస్తోంది. 2024లో భారతదేశ సెమీ కండక్టర్ మార్కెట్ 6.67 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2032 నాటికి 14.09 బిలియన్ డాలర్లకు పెరగనుంది. ఈ పెరుగుదల దృష్ట్యా దేశీయ ఉత్పత్తి అవసరం మరింత ఎక్కువగా ఉంది. ఆర్ డి, ఇన్నోవేషన్, వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా పాలీమాటెక్, భారతదేశాన్ని సెమీ కండక్టర్ ఉత్పత్తిలో ప్రపంచ నాయకుడిగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంది.



పవిత్ర రంజాన్ పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ జహీరా నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్

## రెండు రోజుల అఖిల భారత బ్యాంక్ సమ్మెకు పిలుపు

**యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ నేతల వెల్లడి**




హిమాయత్ నగర్, మేయర్ న్యూస్ : యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యు ఎఫ్ బి యు) రెండు రోజులు (48 గంటలు) ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. మార్చి 23 అర్ధరాత్రి నుండి మార్చి 25 అర్ధరాత్రి వరకు తమ డిమాండ్లు మరియు ఇతర అంశాలపై నిరంతర సమ్మె కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం నారాయణగూడ లోని ఎస్బిఐఓఏ భవనంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యు ఎఫ్ బి యు తెలంగాణ స్టేట్ యూనిట్ కన్వీనర్ ఆంజనేయ ప్రసాద్, నాయకులు రాంబాబు, కేఎస్ శాండిల్య, కృష్ణంరాజు, హత్కర్ శంకర్, వెంకటరామయ్య , ఫణి, అర్జున్ లు మాట్లాడారు.. బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాన్ని ప్రవేశపెట్టాలని ప్రధానంగా డిమాండ్ చేశారు భారతీయ బ్యాంకులు దీనిపై సంవత్సరం క్రితం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిన ఇప్పటివరకు పరిష్కారం కాలేదని అన్నారు. బ్యాంకులలో ఉద్యోగాలను భర్తీ చేయకుండా ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగులు వేస్తూ ఉండడం ఆందోళనకరంగా ఉందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెర్ఫార్మన్స్ రివ్యూ మరియు పి ఎల్ ఐ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలా అనేక డిమాండ్ లతో తాము రెండు రోజుల సమ్మెకు వెళ్తున్నట్టు తెలిపారు. ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని వారికి కలిగే అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బడుగు బలహీవర్గాలకు మేలు చేసే బడ్జెట్ : బొద్దున బాపూజీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 2025-26 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ బడుగు బలహీవర్గాలకు మేలు చేసే విధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సలహాదారు,అఖిల భారత పద్మశాలి సంఘంపూర్వ ప్రధాన కార్య దర్శి బొద్దున బాపూజీ(బాపన్న) అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బడ్జెట్ పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రూ 3.4 లక్షల కోట్ల బడ్జెట్ లో కేటాయింపులు ఎక్కువ శాతం బడుగు బల హీవర్గాలకు వర్గాల అభ్యున్నతి, వారి ఆశ యాలు సాధన, కనీస అవసరాలైన నీడ కల్పించాలనే ఉద్దేశ్యంతో (ఇందిరమ్మ గృహ నిర్మాణ) సంక్షేమానికి పెద్ద పీట వేశారని తెలిపారు.బడ్జెట్ కేటాయింపు లు అధిక శాతం ఈ వర్గాల సహాయ, సంక్షేమ కార్యక్ర మాలు చేపట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు. ముఖ్యంగా బిసి సామాజిక వర్గీకరణ కోసం కులగణన సర్వే నిర్వహించ డమే కాకుండా, ఇటీవలే 42% రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ శాసన సభలో ఏకగ్రీవం గా ఆమోదింప చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ శాఖకు రూ 11,405 కోట్ల బడ్జెట్ లో కేటయించడం హర్షనీయన్నారు. అలాగే జనాభాలో 11% జనాభా కల్గిన పద్మశాలి వర్గానికి ఈ మధ్య జరిగిన పద్మశాలి సంఘం బహిరంగ సభకు హాజరైన రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి, చేనేత కార్మికులకు వ్యక్తిగత ఋణాలు ఒక లక్ష రూపాయల వరకు మాఫి చేస్తామని హామి ఇచ్చిరని, తదనుగుణంగా బడ్జెట్ లో చేనేత రంగానికి రూ.371 కోట్లు కేటాయించడం చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి పట్టుదల కాంగ్రెస్ ప్రభు త్వానికి ఉందని చెప్పకనే చెప్పడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జనరంజక బడ్జెట్ ప్రవేశ పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావుకి బొద్దున బాపూజీ శు భాభినందనలు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## కుష్టు వ్యాధి గుర్తింపు ప్రక్రియ మొదలు...

ముషీరాబాద్,మేజర్న్యూస్ : జాతీయ కుష్టు నిర్మూలన ప్రక్రియలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులు గుర్తింపు ప్రక్రియను ప్రారంభించారు. పానీపుర క్లస్టర్,పురాణాపూల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు.రాజమోహన్ (కార్పొరేటర్), డా.మురళీధర్(అడిషినల్ డీఎం, హెచ్ఓ)డా.జీడీ నాయుడు(సెక్రటరీ, హిందూ కుష్టు నివారణ సంఘం,తెలంగాణ)డా.శశిళ(పబ్లిక్ హెల్త్ ఆఫీసర్)డా.ప్రదీప్,కే.జ్యోతి ర్యాలీ, తదనంతరం సమావేశంలో పాల్గొన్నారు. కిషన్బాగ్,పురాణాపూల్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు. ఆశావర్కర్లు పాల్గొన్నారు.ఆశావర్కర్లు ఇంటింటి సర్వే చేస్తారు.17న ప్రారంభమైన ఇంటింటి సర్వే ఈనెల 30వరకు కొనసాగుతుంది. స్కిన్ స్మియర్ పరీక్షల ద్వారా వ్యాధినిర్ధారణ సులువని వైద్యులు పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా . సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రిజర్వేషన్ కమిటీ చైర్మన్ లు,పొన్నం ప్రభాకర్,దామోదర రాజనర్సింహ,మైనారిటీ నాయకులు షబీర్ అలీ,ఫాయిమ్ క్కరీషి చిత్రపటాలకు చిత్ర పటానికి శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.ముందుగా చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషనల్లో దేశానికి తెలంగాణ ఆదర్శం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు,ఎస్సీకి వర్గికరణ చారిత్రాత్మకమని, సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు .దేశంలోనే తొలిసారిగా తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారు కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.నేటి నుంచి నియోజకవర్గ పరిధిలో ఘనంగా సంబరాలు జరుపుకోవాలని జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని,సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అన్నారు.బీసీ కుల గణన ఒక సాహసోపేత నిర్ణయం అని,త్రికరణ శుద్ధిగా లెక్క తేల్చిన ఘనత మన తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని,వందేళ్లలో జరగనిది తెలంగాణ ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,మహిపల్ యాదవ్,విరేశం గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,నరందేర్ గౌడ్,ఉరిటీ వెంకట్ రావు, మన్నెపల్లి శంబశివరావు, సుదర్శన్,డివిజన్ అధ్యక్షులు అలీ,జహంగీర్,భరత్ గౌడ్,రేణుక,బాష్పక యాదగిరి,మరేళ్ల శ్రీనివాస్,డిసిసి ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్,విజయభాస్కర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్,పట్వారీ శశిధర్,సౌందర్య రాజన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్, ఓబీసీ నాయకులు హరికిషన్,రామచందర్, కంకారెడ్డి,సాయన్న,వెంకట్ నారాయణ, నర్సింగ్ రావు,దుర్గేష్,రాజా రెడ్డి,నవీన్ రెడ్డి,యాదయ్య గౌడ్,కార్తిక్ గౌడ్,ప్రణయ్ గౌడ్,సత్య రెడ్డి,కృష్ణ గౌడ్,నర్సింహ గౌడ్,హరనాథ్ గౌడ్,పరుశురాములు,యకయ్య,కుమార్ యాదవ్, యాదగిరి, మైనారిటీ చైర్మన్ అజీమ్,నాయకులు ఆయాజ్ ఖాన్,హనీఫ్, సయ్యద్ బాబా,గఫర్, ముజీబ్,ముక్రం, జావేద్, యూసుఫ్,మౌలానా, నజీర్,సాజిద్,పాషా,అశోక్, రాంబాబు, హరి,శ్రీను, నవీన్,పద్మ రావు,లక్ష్మణ్, మల్లేష్,కృష్ణ,ప్రసాద్ ముదిరాజ్, మల్లేష్, మహేష్,రాజేష్,మహిళలు కల్పన ఏకాంత్ గౌడ్,నళిని, ప్రియదర్శిని, పార్వతి,రాజలక్ష్మి, జయ,శాంత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి

**▸▸ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి ▸▸ నిరుద్యోగులకు భృతి కరువు ▸▸ మహిళలకు బడ్జెట్ లో అంతంత మాత్రమే ▸▸ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను కలిపి చదివిన ఆర్థిక మంత్రి ▸▸ వృద్ధులకు కరువుపై కూడా పెంచకుండా ఘోర అవమానం ▸▸ కాంగ్రెస్ బడ్జెట్ తప్పిదాలపై బిజెపి ప్రజలకు వివరిస్తుంది ▸▸ రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఇందిరమ్మ రాజ్యం పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ రాష్ట్రంలో ఏ వర్గాన్నీ సంతృప్తిపరచలేదని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసపూరితంగా ఉందని, 6 గ్యారంటీలను తుంగలో తొక్కిన బడ్జెట్ %-% కాంగ్రెస్ మోసం బయట పడిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి చాలా గొప్పగా హామీలిచ్చిందన్నారు.

నిరుద్యోగ యువతీయువకులకు రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి జాడలేదు, మహిళా సంక్షేమానికి సైతం నిధులు అంతంత మాత్రమే కేటాయించారన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్యాన్సర్ స్టేజ్ లో ఉందంటూ ప్రజలను భయపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని దోషపూరితంగా చిత్రీకరిస్తోం దన్నారు. వృద్ధుల పట్ల ఘోరమైన అన్యాయం చేసింది. పెన్షన్ ఒక్క రూపాయి కూడా పెంచలేదు. ఇప్పుడు కొత్తగా పెన్షన్లకు కూడా స్థానం కల్పించలేదని, బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క అమృత్ పథకం వంటి కేంద్ర ప్రభుత్వం నిధుల భాగస్వామ్యంతో నడుస్తున్న పథకాలను గురించి చదవారు. రాష్ట్ర ప్రజలను తాగుడుకు బానిస చేసి అనారోగ్యానికి గురిచేసి ప్రభుత్వ ఖజానాను నింపుకునేలా వ్యవహరిస్తోందన్నారు. ఫసల్ బీమా పథకం ఊసే లేదు %-% గతంలో వేలకోట్ల రూపాయలు కేటాయించినా నయా పైసా ఖర్చు చేయలేదన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీసి, ప్రజల మద్దతుతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేవరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి గొప్పగా సాయం చేయకపోతే రాష్ట్రంలో పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల పాలనలో రూ. లక్షా 50 వేల కోట్ల మేర అప్పులు చేసింది. కాని, ప్రజలకు ఒరిగిందేమీలేదని చెన్నమనేని స్రవంతి అన్నారు.

# ఆవు లేని ఇల్లు ప్రియమైన వారు లేని ఇల్లు లాంటిది

**▸▸ శ్రద్ధే గోపాల్ సరస్వతీజీ, గౌ ప్రేమి , ప్రచారక్గా మారిన ఐఏఎస్ ఆశావహురాలు**



హైదరాబాద్, మేజర్న్యూస్: .ఆవు విశ్వవ్యాప్త మాత అని, భారతదేశం యొక్క అత్యంత పవిత్రమైన జంతువు అని, ఆవు యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ భారతదేశం అంతటా పర్యటిస్తున్న గౌ ప్రేమి, ప్రచారక్గా మారిన ఔత్సాహికురాలు శ్రద్ధే గోపాల్ సరస్వతిజీ దీదీజీ చెప్పారు.గౌ మాత గురించిన మన ప్రాచీన గ్రంధాల నుండి అరుదైన వాస్తవాల సేకరణ, ఐదు రోజుల ఆధ్యాత్మిక చర్చ మరియు కథల కథనం, గౌ కృపా కథకు అనే కార్యక్రమానికి సంబంధించి ఆమె నగరంలో ఉంది. మన గ్రంధాల ద్వారా, వాటి నుండి రుజువులు, సాక్ష్యాలతో కూడిన ఎక్కువ విషయాలను మీరు బహుశా ఎన్నడూ వినలేదు. వీటిని 'గౌ కథలు'గా చెబుతారు.ఆమె హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ (సంకీర్తన్ భవన్), రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్లో ఈ విషయం పై ఐదురోజుల పాటు ప్రవచనాలు నిర్వహిస్తున్నారు . మధ్యప్రదేశ్లోని ఇండోర్కు చెందిన 29 ఏళ్ల సాధ్వి ఆధ్యాత్మిక మరియు స్వచ్ఛంద స్వచ్ఛంద సంస్థ అయిన ధ్యాన్ ఫౌండేషన్ ఆహ్వానం మేరకు ఐదు రోజుల పర్యటన కోసం నగరానికి తన తొలి పర్యటనకు వచ్చింది. శంషాబాద్లోని గోలూరు రోడ్డులోని పెద్దషాపూర్లోని ధ్యాన్ ఫౌండేషన్లో గత ఐదేళ్లుగా ధ్యాన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న గౌశాలను ఆమె సందర్శించారు, ఇది 3000+ రక్షించబడిన, వదిలివేయబడిన, అనారోగ్యంతో ఉన్న గాల్వనైజ్లకు నిలయం. గోశాల వద్ద మీడియాతో ఆమె మాట్లాడుతూ, బ్రిటీషర్లు భారత్పై దండెత్తడానికి ముందు భారతదేశంలో 80 కోట్ల ఆవులు ఉండేవని అన్నారు. ఇప్పుడు గోవుల జనాభా 9 కోట్లకు పడిపోయింది. అదేవిధంగా పవిత్రమైన గోవును సంరక్షించే పురాతన సంప్రదాయం మరియు సంస్కృతి అయిన గౌకథ కూడా ఉండేది. అయితే బ్రిటీషర్లు భారతదేశాన్ని ఆక్రమించినప్పటి నుండి అది కనుమరుగైంది.

పవిత్రమైన గోవును సంరక్షించే ప్రాచీన భారతీయ సంప్రదాయం, సంస్కృతిని పునరుద్ధరించే ప్రయత్నంలో, 'గౌ కథ' అనే పేరుతో ఓ కార్యక్రమాన్ని ధ్యాన్ ఫౌండేషన్ మార్చి 21 వరకు నగరంలో సాయంత్రం 4 నుండి 7 గంటల మధ్య బంజారా హిల్స్ లోని హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్లో గొప్ప ఉత్సాహంతో, ఉత్సాహంతో ఐదు రోజుల ప్రసంగాన్ని నిర్వహిస్తోంది.ఆవు లేని ఇల్లు ప్రియమైన వారు లేని ఇల్లు లాంటిది. గోవులు సంపదల దేవత యొక్క నివాసం. పాపాలు అల్లాంటి వారిని తాకవు, అని 29 ఏళ్ల శ్రద్ధే గోపాల్ సరస్వతీజీ దీదీజీ (ఆధ్యాత్మిక గురువు శ్రీ గోపాలచరణ్ గోపాలానంద సరస్వతి మహారాజ్ శిష్యురాలు ) చెప్పారు. ఆమె గురువైన గోపాలచరణ్ గోపాలానంద సరస్వతి మహారాజ్ గోమఠం యొక్క ప్రాముఖ్యతను వ్యాప్తి చేయడానికి భారతదేశం అంతటా 31 సంవత్సరాల సుదీర్ఘ 1, 25,000 (ఒక లక్ష ఇరవై ఐదు వేల) కిలోమీటర్ల పాదయాత్రలో ఉన్నారు. 2012 సంవత్సరంలో తన ప్రయాణాన్ని ప్రారంభించి, 25,000 గ్రామాలను సందర్శించి, నాలుగు రాష్ట్రాలను కవర్ చేసి ఇప్పుడు మహారాష్ట్రలోకి ప్రవేశించారు. ఆయన తెలంగాణలో త్వరలో పర్యటించనున్నారు.ఆవు అందరికీ తల్లి. పవిత్రమైన ఆవును సంరక్షించే చట్టం కేంద్రంలో రావాలి. రాజస్థాన్, హర్యానా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చట్టాలు ఉన్నప్పటికీ, గోవులను వధ నుండి రక్షించే చట్టం కేంద్రంలో లేదు. పవిత్రమైన గోవును సంరక్షించే చట్టాలు కావాలి. ఆవుల సంరక్షణ తప్పనిసరిగా పాఠశాల పాఠ్యాంశాల్లో భాగం కావాలని ఆమె అన్నారు

శ్రీకృష్ణుడు ఆవుల మధ్య తన వేణువును వాయిస్తున్నట్లు, గోపికల (పాలువు పనిమనుషులు)తో కలిసి నృత్యం చేస్తున్నట్లు మన పురాణాలూ మనకు తెలియజేస్తున్నాయి. ఆవులను పోషించుకుంటూ, ఆడుకుంటూ పెరిగాడు. అదేవిధంగా, గోవింద మరియు గోపాల అనే పేర్లతో కూడా పిలువబడే శ్రీకృష్ణుడు అంటే 'గోవుల స్నేహితుడు, రక్షకుడు' అని అర్థం.మన వేద గ్రంధాలన్నీ గోవులను రక్షించాలని, సంరక్షించాలని నొక్కి చెబుతున్నాయి. ఆవును చంపి దాని మాంసం తినడం పాపంగా భావిస్తారు. అల్పాహారం తినే ముందు ఆవుకు ఆహారం ఇవ్వడం అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. భారతదేశంలో నేటికీ, గోవులను చంపడం చట్టవిరుద్ధంగా అనేక రాష్ట్రాలు ప్రకటించినప్పటికీ, వాటిని మరింత కఠినంగా అమలు చేయడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు.తాజా, సేంద్రీయ పాలు, పెరుగు, మజ్జిగ, పనీర్ (ఇంట్లో తయారు చేసిన చీజ్), నెయ్యి, అన్నీ అత్యంత పోషకమైనవి, ఆహారంలో ముఖ్యమైన భాగంగా పరిగణించబడతాయి.